


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 109 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 25 ఆగస్టు 2025 | వెల : 4/-




## కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుంది..

- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదు
- 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారు
- కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారు
- తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారు

హైదరాబాద్

హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి - మిగతా3లో

# దేవుడు గొప్ప డిజైనర్.. ప్రకృతి ఉత్తమ గురువు

- మనం మంచి విద్యార్థులమా లేదా అన్నదే ప్రశ్న
- లైఫ్ సైన్సెస్‌లో, వైద్యంలో, ప్రకృతి ఉత్తమ గురువు
- మనం ప్రకృతి నుంచి నేర్చుకుంటే, మనం తప్పు చేయొద్దు
- కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు మంచి ఉదాహరణ.
- 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నాం.
- లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ హబ్‌గా తెలంగాణ



హైదరాబాద్

దేవుడు గొప్ప డిజైనర్, ప్రకృతి ఉత్తమ గురువు అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆదివారం నగరంలోని ఏఐజీ ఆస్పత్రి వేదికగా ఆసియా-పసిఫిక బయోడిజైన్ ఇన్నోవేషన్-2025 సమ్మిట్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'బయోడిజైన్ ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉంది. దేనినైనా మనం రూపొందిస్తే దాని ప్రయోజనం , పనితీరు, రూపం ప్రాథమిక అంశాలుగా ఉంటాయి.

దేవుడు గొప్ప డిజైనర్. ప్రకృతి ఉత్తమ గురువు. మనం మంచి విద్యార్థులమా లేదా అన్నదే ప్రశ్న. లైఫ్ సైన్సెస్‌లో, వైద్యంలో, ప్రకృతి ఉత్తమ గురువు. మనం ప్రకృతి నుంచి నేర్చుకుంటే, మనం తప్పు చేయొద్దు. కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు - మిగతా3లో



## రాహుల్ ఓటర్ అధికార్ యాత్రలో జోష్

- హాజరుకానున్న ప్రియాంక
- కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతూ రాహుల్ సోదరి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఈ యాత్రలో పాల్గోనున్నారు.
- రాహుల్ యాత్రలో ప్రియాంక పాల్గొనడం ద్వారా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా జరుగుతున్న యాత్రలో మహిళల మద్దతు
- ాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్‌పై రెండు కిలోమీటర్లు యాత్ర

## ఆ ఓటర్లలో 98శాతం మంది పత్రాలు అందాయి

- ఎన్నికల కమిషన్
- పబ్లిష్ చేసిన ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు, క్లెయిమ్‌లు తెలియజేసేందుకు మరో ఎనిమిది రోజుల గడువు
- ముసాయిదా జాబితాలో తప్పుగా నమోదైన వివరాలను సరిచేయించుకోవడానికి ఓటర్లకు ఇదే చివరి అవకాశం వెల్లడి




# రంగంలోకి కేసీఆర్!



- పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సన్నాహాలు
- స్థానిక సంస్థల ఎన్నికలు..
- నియోజకవర్గాలపై బీఆర్ఎస్ ఫోకస్
- ఎన్నికల్లో తన సత్తా చాటాలని బీఆర్ఎస్ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు
- పార్టీకి రాజీనామా చేసి.. మరో పార్టీ గూటిలోకి చేరారు. అలాంటి నియోజకవర్గాలపై పార్టీ అగ్రనాయకత్వం ముఖ్యంగా దృష్టి కేంద్రీకరించింది

హైదరాబాద్

10 ఏళ్ల పాటు అధికారాన్ని చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు సైతం ఆ పార్టీ గెలుచుకోలేక పోయింది. అయితే మరి కొద్ది రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్నాయి. అందుకు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది. ఆ ఎన్నికల్లో తన సత్తా చాటాలని బీఆర్ఎస్ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా కీలక నిర్ణయం తీసుకొంటుంది. అలాగే ప్రజల మధ్యకు వెళ్లి పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆ క్రమంలో రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు.. ఆ పార్టీకి రాజీనామా చేసి.. మరో పార్టీ గూటిలోకి చేరారు. అలాంటి నియోజకవర్గాలపై పార్టీ అగ్రనాయకత్వం ముఖ్యంగా దృష్టి కేంద్రీకరించింది. దీంతో ఆ యా నియోజకవర్గాలకు చెందిన పార్టీ కేడర్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కానున్నారు. ఆదివారం.. అంటే ఆగస్టు 24వ తేదీన శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కేడర్‌తో కేటీఆర్ సమావేశం కానున్నారు. ఈ రోజు ఉదయం 11.00 గంటలకు - మిగతా3లో



## బీజేపీ-రాహుల్‌గాంధీ నాటకాన్ని నమ్మొద్దు

- బీహార్ ఓటర్లకు ప్రశాంత్ కిషోర్ హెచ్చరిక
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్జేడీ సూచనల ప్రకారమే నడుచుకుంటున్నారు
- బీహారీల సమస్యలపై మాత్రం ఆయన దృష్టి పెట్టడంలేదు
- అదంతా ఆ రెండు పార్టీలు ఆడుతున్న నాటకం
- ఆ నాటకం ఉచ్చులో మీరు పడొద్దని ప్రజలకు పిలుపు

## కిషన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు

- వాస్తవాలు పక్కదారి పట్టేలా కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి
- 11ఏళ్లుగా లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా?
- యూరియా సరఫరాలో జియో పాలిటిక్స్, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎర్ర సముద్రంలో నౌకాయనం నిలవడంతో యూరియా ఇంపోర్ట్ ఆగిపోయింది
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

హైదరాబాద్

యూరియా పక్కదారి పట్టిందనే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు పక్కదారి పట్టేలా కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఆదివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మీడియాతో మాట్లాడారు. 11ఏళ్లుగా లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు - మిగతా3లో




## ఓట్ల చోరీ జరగనీయం.. ఈసీని వదలం

- విపక్ష పార్టీలకు వ్యతిరేకంగా ఈసీఐ, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయి
- బీహార్‌లో ఓట్ల చోరీ జరగనీయమం
- సరైన ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ఇవ్వాలని డిమాండ్
- 'ఎన్నికల కమిషన్ ప్రవర్తనను మార్చడం కోసమే మేము ఒత్తిడి చేస్తున్నాం
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



## చట్టసభలు.. ప్రజా సమస్యలపై చర్చించడానికే గానీ.. రాజకీయ లబ్ధికి కాదు

- పార్లమెంట్‌లో జరిగే చర్చలు దేశాభివృద్ధిని ప్రభావితం చేస్తాయి
- చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి
- ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలు విపక్షాల కారణంగా సజావుగా జరగలేదు
- ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు.
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



# అంతరిక్షం వెళ్లిన తొలి వ్యక్తి హనుమాన్ అన్న బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్.. ట్రోల్స్ చేస్తున్న నెటిజన్లు

అంతరిక్షంలోకి వెళ్లిన తొలి వ్యక్తి హనుమాన్ అని కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదానికి దారి తీశాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా జిల్లాలో ఓ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అనురాగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి వ్యక్తి ఎవరు? అని ప్రశ్నించాడు. దీనికి విద్యార్థులందరూ "నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్" అని సమాధానం ఇస్తారు. అయితే పిల్లలిచ్చిన సమాధానాన్ని ఠాకూర్ ఖండిస్తూ.. నాకు తెలిసి అంతరిక్ష యాత్ర చేసిన తొలి వ్యక్తి హనుమాన్ జీ అంటూ చెప్పుకోచ్చాడు. దీంతో విద్యార్థులందరూ ఒక్కసారిగా షాక్ తిన్నారు. అంతేగాకుండా ఠాకూర్ మాట్లాడుతూ.. మనకు వేల సంవత్సరాల నాటి మన సంప్రదాయం, జ్ఞానం, సంస్కృతి తెలియకపోతే, ఆంగ్లేయులు మనకు చూపించినదే మనం చూస్తాం అందుకే పురాణల



గురించి కూడా తెలుసుకోండి అంటూ ఠాకూర్ తెలిపాడు. అనంతరం, ఉపాధ్యాయులను ఉద్దేశించి.. పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా, మన వేదాలు, సంప్రదాయాలు, జ్ఞానం వైపు దృష్టి సారిస్తే మనకు చాలా విషయాలు తెలుస్తాయి అని సూచించారు. అయితే ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో, అనురాగ్ ఠాకూర్ పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక నెటిజన్ రాసుకోస్తూ.. ఇలాంటి నాయకులు భారతదేశాన్ని వేల సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారా? కనీసం పాఠశాల పిల్లలకు తప్పుడు జ్ఞానం చెప్పకూడదని అనే విషయం తెలియదా అని కామెంట్ చేశారు. మరో నెటిజన్ కామెంట్ చేస్తూ.. పదవీలో ఉన్న మంత్రులు చదువు, శాస్త్రాలను పక్కనపెట్టి కథలను సైన్స్ గా చెబితే పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చరిత్ర, పౌరాణిక కథలను గౌరవించడం సరైనదే, కానీ విద్యలో నిజం, విజ్ఞానం మాత్రమే ఉండాలి అంటూ రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోను మీరు చూసేయండి.

# పని ఒత్తిడి.. పట్టరాని ఆవేశం తీవ్రస్థాయి నిర్ణయాలకు జైకొడుతున్న యువత

**క్రీట్ (గ్రీస్):** తొమ్మిది నెలల క్రితం అమెరికాలో జరిగిన ఒక హత్య మిగతా అన్ని నేరాల మాదిరిగా ఒకటి, రెండు రోజులు మీడియాలో పతాకశీర్షికలకెక్కి కనుమరుగుకాలేదు. హత్య చేసిన హంతకుడిని శిక్షించాలనే డిమాండ్లకు బదులు అతడిని కీర్తిస్తూ లక్షలాది మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు పలకడం యావత్ ప్రపంచాన్ని విస్మయపరిచింది. హత్యను ఖండించాల్సిందిపోయి అతడికి బెయిల్ ఇవ్వాల్సిందేనని ఆన్‌లైన్‌లో ఒక ఉద్యమమే మొదలైంది. 2024 డిసెంబర్‌లో అమెరికాలో అత్యంత సంపన్న ఆరోగ్యబీమా సంస్థ అయిన 'యునైటెడ్ హెల్త్‌కేర్'సీఈఓ బ్రియాన్ థాంప్సన్‌ను షూట్‌చేసి చంపేసిన లిగి మాంజియోన్ అనే యువకుడి గురించే ఇదంతా. హత్య వంటి తీవ్రస్థాయి హింసను ఒక సగటు మనిషి తప్పుబట్టాల్సిందిపోయి వెనకేసుకురావడం వెనకున్న అంతరార్థం ఏమిటనే దానిపై ఇప్పుడు మానసిక వైద్యరంగంలో చర్చమొదలైంది. పనిచేసే చోట నెలకొన్న తీవ్రస్థాయి ఒత్తిడి వాతావరణమే యువత మానసిక అలసటకు గుర్రై, పట్టరాని కోపం, అసహనం, ఉద్రేకం దిశగా పయనింపజేస్తోందని పలువురు మనోవిజ్ఞాన శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. థాంప్సన్‌ను హత్యచేయడం సబబేనని ఆన్‌లైన్‌లో నిర్వహించిన సర్వేలో 41 శాతం యువత వ్యాఖ్యానించడం మారుతున్న యువత ఆలోచన ధోరణులకు అద్దంపడుతోందని మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.



### అవినీతి, దురాశపై పట్టరాని కోపం

తాము పనిచేసే సంస్థలో జరిగే అవినీతి, సంస్థ ఉన్నతాధికారులు, యాజమాన్యం దురాశను నేటి యువత ఏమాత్రం సహించట్లేదు. తీవ్రస్థాయి పని ఒత్తిడి, అనుక్షణం మారుతున్న సంస్థలో పని విధానాలు, ఆధునిక పని వాతావరణం సైతం యువతలో అసంతృప్తి జ్వాలలను రాజేస్తూ చివరకు వారిలో పట్టరాని ఆవేశాన్ని మరింత ఎగదోస్తోంది. అన్ని రంగాలకు సంబంధించి యువ ఉద్యోగులు, కార్మికుల మనసులో గూడు కట్టుకుంటున్న అసంతృప్తి తాలూకు వివరాలతో ఏపీఏ 'సైకాలజీ ఆఫ్ వయలెన్స్'జర్నల్ 'హింస్మాతక పిడివాదం 'పేరిట ప్రత్యేక సంచికను వెలువర్చింది. గ్రీస్‌లోని క్రెటే విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ అలెక్సియోస్ అర్వాంటిస్ సారథ్యంలో ఈ పరిశోధన జరిగింది.

### ఎన్నింటికో దారి తీస్తున్న మానసిక అలసట

పనిప్రదేశంలో విపరీతమైన ఒత్తిడి కారణంగా మానసిక అలసట పెరిగిపోయి చివరకు భ యం, బాధ, అసంతృప్తి, అసహనం కట్టలు తెంచుకుంటున్నాయి. తమకు అన్యాయం జరి గిపోతోందనే భావన యువతలో పెరిగిపోతోంది. దీంతో అన్యాయానికి హింసతోనే ముగింపు పలకాలనే ధోరణి ఎక్కువవుతోంది. అధ్యయనంలో భాగంగా పరిశోధకులు వందలాది మంది యువ ఉద్యోగుల రోజువారీ మానసిక స్థితిని అంచనావేశారు. మానసిక అలసట, మానసిక స్థితి, హింసాత్మక ఆలోచన స్థాయిలను క్రోడీకరించారు. అతిగా మానసికంగా అలసిపోయినప్పుడు తీవ్రస్థాయి ఆలోచనలు మంచివేనన్న భావన వారిలో పెరిగిపోతోంది. అన్యాయాన్ని అంతమొందించాలంటే హింసే అత్యుత్తమ మార్గమని వాళ్లు భావిస్తున్నారు. ప్రతిరోజూ ఇలాగే మానసిక అలసటకు గురైతే ఆ స్థాయిలో వారిలో బాధ ఎక్కువవుతోంది. వీటిని మూడురకాల సిద్ధాంతాలతో వర్గీకరించవచ్చని మానసిక నిపుణులు చెబుతున్నారు.

### సాధారణ బాధ సైతం...

సాధారణ బడలిక సిద్ధాంతం ప్రకారం ప్రతిరోజూ అతిపనితో విసిగిపోయిన సందర్భాల్లో ప్రతికూల ఆలోచనలు వెల్లువెత్తుతాయి. ఇక రెండోసిద్ధాంతం ప్రకారం.. చేస్తున్న పనిలో సంతృప్తిలోపించినప్పుడు సైతం మానసిక అలసట, విసుగు పెరుగుతాయి. ఇక మూడో సిద్ధాంతం ప్రకారం తాము ఎంతగా కష్టపడుతున్నా సరైన ప్రాధాన్యత, ఉన్నతాధికారుల నుంచి ప్రశంస దక్కని సందర్భాల్లోనూ మానసి అలసట ఎక్కువై చివరకు హింసాత్మక ఆలోచనలు ఆ యువ ఉద్యోగులను చుట్టుముడుతున్నాయి. ఈ మూడు రకాల సందర్భాల్లోనూ మెజారిటీ యువత తమ వృత్తిలో తమకు సరైన గౌరవం దక్కనప్పుడు, తమ శ్రమకు తగ్గ ఫలితం లభించనప్పుడు తమకు నచ్చిన మార్గంలో సంతృప్తి సాధించేందుకు హింసాత్మక ఆలోచనలకు జై కొడుతున్నారని సర్వేలో తేలింది.

### వ్యవస్థీకృత మార్పుతో..

ఈ పెడపోకడలపై బహుళజాతి అంతర్జాతీయ సంస్థలు తక్షణం మేల్కొనాలి. సంస్థ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కష్టపడుతున్న ఉద్యోగులకు తగు ప్రాధాన్యతనిస్తే తోటి ఉద్యోగుల్లో సైతం సంస్థ పట్ల గౌరవం, వారిలో అంకితభావం అనూహ్యంగా పెరుగుతాయి. అప్పుడు ఇలాంటి హింసాత్మక ఆలోచనల వైపు యువత అస్సలు మళ్లదు. అప్పుడు మానసిక అలసట అనే ఊసే ఉండదు. పనిచేసే చోట పారదర్శకత కనిపించేలా చేయడం సంస్థల విద్యుక్తధర్మం. తాము ఎంతగా సంస్థ కోసం కష్టపడినా గౌరవం దక్కట్లేదని భావించే వారిని మేనేజర్లు వీలైనంత త్వరగా గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపడితే మొత్తం సంస్థలోనే ప్రతికూలవాతావరణం అనేది మటుమాయం అవుతుంది. ఆ మేరకు ఉన్నతాధికారులు, మేనేజర్లకు సైతం శిక్షణనివ్వాలి. కేవలం సంస్థలో ఉన్నప్పుడు ఉద్యోగి పడే ఆవేదనగా దీనిని తేలిగ్గా తీసుకుంటే మొత్తం సమాజంపైనే ఇది చాన్నాళ్ల తర్వాత ప్రతికూల ప్రభావం చూపుతుంది. సంస్థల దురాశపై ధ్వజమెత్తాలనే పెడపోకడలు ఎక్కువై విప్లవవాదం మరింతగా సమాజంలో వేళ్లూనుకుం టుంది. మానసిక అలసటకు గురైన ఉద్యోగి తమ సంస్థ నుంచే సాంత్వన కోరుకుంటాడు. అక్కడి అది దక్కని నాడు సంస్థ మాత్రమే కాదు సమాజం సైతం దాని దుష్ప్రభావాలను ఎదుర్కోక తప్పదని మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.

### హింసాత్మకం.. సాధారణం

తమ పరిశోధనపై వైద్యనిపుణులు మరో స్పష్టతనిచ్చారు. "యువతలో మానసిక అలసటకు గురైన ప్రతి ఒక్కరూ ఇలా హింసాత్మక మార్గంలో పయనిస్తున్నారని మేం చెప్పట్లేదు. కానీ ఆ దిశగా అడుగులేసే అవకాశాలు బాగా పెరుగుతున్నాయనేది సుస్పష్టం. ఇది చివరకు హింసాత్మకంగా వ్యవహరించం తప్పు కాదు అనే స్థాయికి యువత ఆలోచన ధోరణి నెమ్మది నెమ్మదిగా మారుతోంది. ఇది అత్యంత ఆందోళనకరం"అని నిపుణులు ఆవేదన వ్యక్తంచేశారు. "నేడు ప్రతి నలుగురిలో ముగ్గురు అతి పనిఒత్తిడి బారిన పడుతున్నారు. దీంతో శ్రామికలోకంలో మెజారిటీ యువత తమకు తెలీకుండానే అతివాదానికి మద్దతుపలుకుతోంది. అధిక పనిఒత్తిడి కారణంగా మానసికఅలసటకు గురైన వారిలో చాలా మందిలో అసహనం పెరిగిపోతోంది. దీంతో విధ్వంసకర ఆలోచనలు మొగ్గ తొడుగుతున్నాయి. ఇవి ప్రజాస్వామ్యయువత విలువలు, చక్కటి, సుహృద్భావ పనివాతావరణానికి గొడ్డలిపెట్టుగా మారుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చూస్తే పనిఒత్తిడి కారణంగా హింసాత్మక ఘటనలు చాలా అత్యల్పస్థాయిలో ఉన్నప్పటికీ వాటి దుష్ప్రభావాలు మాత్రం స్థిరంగా పెరుగుతూ పోతున్నాయి"అని మనోవిజ్ఞాన శాస్త్ర నిపుణులు అభిప్రాయపడ్డారు.

## ఆ ఓటర్లలో 98శాతం మంది పత్రాలు అందాయి

ఇంటర్నెట్‌డెస్క్: బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) సందర్భంగా కొత్తగా నమోదు చేసుకున్నవారిలో 98.2 శాతం మంది నుంచి ధ్రువీకరణ పత్రాలు ఇప్పటికే అందాయని ఎన్నికల కమిషన్ ఆదివారం వెల్లడించింది. తాజాగా పబ్లిష్ చేసిన ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు, క్లెయిమ్‌లు తెలియజేసేందుకు మరో ఎనిమిది రోజుల గడువు ఉంది. ముసాయిదా జాబితాలో తప్పుగా నమోదైన వివరాలను సరిచేయించుకోవడానికి ఓటర్లకు ఇదే చివరి అవకాశమని ఈసీ వెల్లడించింది. ఓటర్లు ఎన్యుమరేషన్ ఫామ్స్ ఇచ్చిన సమయంలో సమర్పించని పత్రాలను ఇప్పుడు సబ్మిట్ చేయవచ్చని వెల్లడించింది. "బిహార్ సీఈవో ఇచ్చిన సమాచారం ప్రకారం ఇప్పటి వరకు 98.2 మంది పత్రాలు అందాయి" అని ఈసీ పేర్కొంది. జూన్ 24 నుంచి ఆగస్టు 24లోపు ఇవి ఈసీకి చేరాయి. సగటున రోజుకు 1.64శాతం మంది సమర్పించినట్లైంది. సెప్టెంబర్ 1వ తేదీ వరకు సమయం ఉందని వెల్లడించింది.

## ఓట్ల చోరీ జరగనీయం.. ఈసీని వదలం

అరారియా: బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించి భారత ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీ పై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అదివారంనాడు విమర్శల దాడి కొనసాగించారు. విపక్ష పార్టీలకు వ్యతిరేకంగా ఈసీఐ, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బిహార్‌లోని ఆరారియాలో రాష్ట్రీయ జనతా దళ్ నేత తేజస్వి యాదవ్‌తో కలిసి మీడియా సంయుక్త సమావేశంలో రాహుల్ మాట్లాడారు. బీహార్‌లో ఓట్ల చోరీ జరగనీయమని అన్నారు. సరైన ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'ఎన్నికల కమిషన్ ప్రవర్తనను మార్చడం కోసమే మేము ఒత్తిడి చేస్తున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. బిహార్ ఎన్నికల్లో ఓట్ల చోరీని జరగనీయం. మీరు మహారాష్ట్రలో దొంగిలించారు. హర్యానాలో ఓట్ల చోరీ చేశారు. కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగినట్టు చాలా స్పష్టంగా చూపించాం. ఇక్కడ ఎంతమాత్రం ఓట్ల చోరీ జరగనీయం' అని రాహుల్ స్పష్టం చేశారు. ఓట్ల చోరీ ఆరోపణలపై తామడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో ఈసీ విఫలమైందని రాహుల్ అన్నారు. ఎన్నికల సంఘం తటస్థంగా లేదని, ఈసీఐ, ఎన్నికల కమిషనర్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ అఫిడిట్ సమర్పించకుంటే ఆరోపణలు నిరాధారమని భావించాల్సి వచ్చిందని ఈసీ చెబుతోందని, అనురాగ్ ఠాకూర్ ఇదే తరహా ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహించినప్పటికీ ఆయనను అఫిడవిట్ సమర్పించమని అడగలేదని ఆయన పేర్కొన్నారు. మహాఘట్‌బంధన్ పోల్ మేనిఫెస్టోపై అడిగినప్పుడు, రైతులకు సంబంధించి చాలా ఐడియాలు ఉన్నాయని, రైతు ప్రయోజనాల పరిరక్షణకు మేనిఫెస్టో కమిటీ కసరత్తు చేస్తోందని చెప్పారు.

## చట్టసభలు.. ప్రజా సమస్యలపై చర్చించడానికే గానీ.. రాజకీయ లబ్ధికి కాదు

**దిల్లీ:** చట్ట సభలు.. ప్రజాసమస్యలపై చర్చలు జరపడానికే గానీ.. రాజకీయ లబ్ధి పొందేలా వ్యవహరించడానికి కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. దిల్లీలో జరుగుతున్న 'ఆల్ ఇండియా స్పీకర్స్ సమావేశం'లో కేంద్రమంత్రి పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌లో జరిగే చర్చలు దేశాభివృద్ధిని ప్రభావితం చేస్తాయని చెప్పారు. "చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలు విపక్షాల కారణంగా సజావుగా జరగలేదు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. దీని గురించి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆలోచించాలి. అర్థవంతమైన చర్చలు జరగాలి. సభా గౌరవాన్ని, స్పీకర్ పదవి గౌరవాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి. ప్రజాసమస్యలపై నిష్పాక్షపాతమైన చర్చలు జరపడానికి చట్ట సభలను వేదికగా మార్చుకోవాలి. వాటి నిబంధనల మేరకు సమావేశాలు జరిగేలా చూడాలి"అని అన్నారు. సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి తొలి భారతీయ స్పీకర్‌గా పనిచేసిన విఠల్‌భాయ్ పటేల్‌కు కేంద్రమంత్రి అమిత్ షా నివాళులర్పించారు. వందేళ్ల క్రితం స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ ఎన్నికతోనే దేశంలో పార్లమెంటరీ చరిత్ర మొదలైందన్నారు. అప్పటి బ్రిటిష్ పాలనలో 1919 డిసెంబర్ 24న దేశంలో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఏర్పాటైంది. 1925లో విఠల్‌భాయ్ పటేల్ ఈ సభకు స్పీకర్‌గా ఎన్నికయ్యారు.

## ఓటర్ లిస్టులో ఇద్దరు పాక్ మహిళలు.. దర్యాప్తు షురూ



**పట్నా:** బీహార్ ఓటర్లు లిస్టులో వింత వైనాలు వెలుగు చూస్తున్నాయి. 1950లలో భారత్‌లోకి ప్రవేశించిన ఇద్దరు పాకిస్తానీ మహిళలు బీహార్‌లో ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు వెల్లడయ్యింది. దీనిపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దర్యాప్తు ప్రారంభించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం హోం మంత్రిత్వ శాఖ ఇటీవల వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉండిపోయిన విదేశీయుల రికార్డులను తనిఖీ చేస్తున్నప్పుడు ఈ ఉదంతం వెలుగు చూసింది. భాగల్పూర్‌కు చెందిన ఇద్దరు మహిళలు విదేశీ పౌరులుగా ఓటర్ల సవరణలో తేలారని అధికారులు నిర్ధారించారు. ఓటర్ల ధృవీకరణ నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)మాట్లాడుతూ ఆ మహిళలకు సరిపోయే పాస్‌పోర్ట్ వివరాలతో కూడిన అధికారిక సమాచారం అందిందన్నారు. వారిలో ఒకరి పేరు ఇమ్రానా ఖానం. ఆమె వృద్ధురాలు. అనారోగ్యంతో ఉన్నందున మాట్లాడే స్థితిలో లేదు. ఆమె పాస్‌పోర్ట్ 1956 నాటిది. ఇంకొక మహిళ కూడా ఇలానే భారత్‌లో ఉంటున్నారు. శాఖాపరమైన సూచనలను అనుసరించి వారి పేర్లను తొలగించే ప్రక్రియను ప్రారంభించామని సంబంధిత అధికారులు తెలిపారు. కాగా ఈ పాక్ మహిళల ఉదంతం అధికారిక విచారణలో ఉంది. ఉన్నతాధిధికారులు వీరిపై తదుపరి చర్యలు తీసుకోవాల్సివుంది. దీనిపై ఆగస్టు 11న హోం మంత్రిత్వ శాఖ నుండి నోటీసు స్థానిక ఎన్నికల కార్యాలయానికి చేరుకుంది. తక్షణం వారిపై చర్యలు చేపట్టాలని దానిలో కోరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు నిర్వహించిన ఓటరు కార్డుల సవరణ వివాదానికి దారితీసింది. ప్రతిపక్ష పార్టీలు ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని, ఇవి జరగుతున్నాయని ఆరోపించాయి. అయితే నిస్పాక్షికంగా ఎన్నికలు జరిగేలా చూడాల్సిన బాధ్యతతోన ఈ సవరణ చేపట్టామని సంబంధిత అధికారులు తెలిపారు.

## రాహుల్ ఓటర్ అధికార్ యాత్రలో జోష్



**పూర్ణియా:** బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' కొనసాగుతోంది. కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతూ రాహుల్ సోదరి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఈ యాత్రలో పాల్గోనున్నారు. సుపౌల్ సీతమర్హి లో ఈనెల 26, 27 తేదీల్లో రాహుల్‌తో ప్రియాంక కలిసి పాల్గొంటారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కేసీ వేణుగోపాల్ తెలిపారు. బిహార్‌లో హిందువులు ముఖ్యమైన పండుగగా భావించే హర్తాలికా తీజ్ కూడా ఈనెల 26న జరుగనుంది. వివాహిత స్త్రీలు ఈ పండుగలో భర్త దీర్ఘాయుష్షు, సౌభాగ్యం కోసం రోజంతా ఉపవాస వ్రతం పాటిస్తారు. ప్రియంక గాంధీ తన పర్యటనలో భాగంగా సీతామర్హిలోని జానకిమాత ఆలయంలో పూజల్లో పాల్గొంటారు. రాహుల్ యాత్రలో ప్రియాంక పాల్గొనడం ద్వారా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా జరుగుతున్న యాత్రలో మహిళల మద్దతు కూడా కూడగడతారని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు. కాగా, రాహుల్ గాంధీ ఆదివారంనాడు పూర్ణియా జిల్లాలో యాత్ర సాగించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్‌పై రెండు కిలోమీటర్లు యాత్ర సాగించారు. మార్గమధ్యలో జాలాగఢ్ సమీపంలోని రోడ్డుపక్కనే ఉన్న ధాబా వద్ద రాహల్ ఆగి టీ తాగుతూ స్థానికులతో ముచ్చటించారు. బిహార్‌లో అక్టోబర్-నవంబర్ మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. ఈ క్రమంలోనే ఎన్నికల కమిషన్ బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టడం, సవరించిన ఓటర్ల జాబితాను ప్రకటించడంపై విపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. లక్షలాది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని, పెద్ద సంఖ్యలో నకిలీ ఓటర్లను చేర్చారని, తద్వారా బీజేపీతో కలిసి ఓట్ల చోరీకి ఈసీ పాల్పడుతోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు ఆధారాలుంటే రాహుల్ అఫిడవిట్ సమర్పించాలని, అలా చేయకుంటే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈసీ డిమాండ్ చేసింది. అయితే రాహుల్ తన వాదనకే కట్టుబడుతూ బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' కొనసాగిస్తున్నారు.

## బీజేపీ-రాహుల్‌గాంధీ నాటకాన్ని నమ్మొద్దు



బీహార్ ఓటర్లను ప్రతిపక్ష కాంగ్రెస్, అధికార బీజేపీ పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ఆ రెండు పార్టీలు ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలను వదిలేసి 'ఓట్ చోరీ' పైనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్జేడీ సూచనల ప్రకారమే నడుచుకుంటున్నారని, బీహారీల సమస్యలపై మాత్రం ఆయన దృష్టి పెట్టడంలేదని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. ఎన్నికల వేళ రాహుల్ గాంధీని ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాని నరేంద్ర మోదీని రాహుల్ గాంధీ పరస్పరం విమర్శించుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. అదంతా ఆ రెండు పార్టీలు ఆడుతున్న నాటకమని, ఆ నాటకం ఉచ్చులో మీరు పడొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. పేదరికం, నిరుద్యోగం, వలసలు, సరైన విద్యా సౌకర్యాలు లేకపోవడం లాంటివి బీహార్‌లో అసలైన సమస్యలని, ప్రధాన పార్టీలు ఈ సమస్యలను గాలికి వదిలేశాయని ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయంగా తాను 'జన్ సూరజ్ పార్టీ' ని స్థాపించానని చెప్పారు.

# కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుంది

-మొదటిపేజీ తరువాయి

సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చివేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలన వర్సెస్ కాంగ్రెస్ 20 నెలల పాలన బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిండని అడిగారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లు వేశారని అన్నారు.

**పార్టీ మారిన ఎమ్మెల్యేలు దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి.. కేటీఆర్ సవాలు**



పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని కేటీఆర్ నిలదీశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లు వేశారని అన్నారు.

**ప్రజల కోసం కాదు, స్వార్థం కోసమే**

శేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఉత్త టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒక రోజు కేసీఆర్ మీద, ఇంకో రోజు తన మీద కేసులంటూ రేవంత్ పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని ఆయన ప్రశంసించారు.

## ‘దేవుడు గొప్ప డిజైనర్.. ప్రకృతి ఉత్తమ గురువు’

-మొదటిపేజీ తరువాయి

మంచి ఉదాహరణ. మానవులు కృత్రిమ మెదడును సృష్టించడానికి సహజ మెదడును ఉపయోగించారు.

మేము తెలంగాణ రైజింగ్ 2047 అనే ప్రయాణాన్ని ప్రారంభించాము. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నాం. దేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్యదినోత్సవాన్ని జరుపుకునే 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గా మారుస్తాం..తెలంగాణ లైఫ్ సైన్సెస్‌కు కేంద్రం గా ఉంది..తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాధించడంలో వైద్య పరికరాలు, మెడ్‌టెక్ కీలకమైనవి’ అని ఆయన పేర్కొన్నారు.

**లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ హబ్‌గా తెలంగాణ**

బయోడిజైన్స్, లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఒక ముఖ్యమైన కేంద్రంగా ఎదుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో ఆసియా-పసిఫిక్ బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025 ఘనంగా జరిగింది. ఈ సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బయోడిజైన్స్‌కు ఒక గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. తెలంగాణను 2047 నాటికి భారతదేశంలో ఒక ముఖ్యమైన ఆర్థిక శక్తిగా మార్చడమే లక్ష్యంగా “తెలంగాణ రైజింగ్ 2047” నినాదంతో ముందుకు వెళు_న్నామని చెప్పారు. 2047 నాటికి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తవుతుందని, అప్పటికి మన దేశం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ విభాగంలో తెలంగాణ హబ్‌గా మారిందని, సుల్తాన్‌పూర్‌లో భారత్‌లోనే అతిపెద్ద మెడికల్ డివైజ్ పార్కును ఏర్పాటు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుల్తాన్‌పూర్ పార్కులో 60కి పైగా కంపెనీలు ఉన్నాయని, ఇక్కడ ఇంప్లాంటేషన్లు, వైద్య పరికరాలు తయారు చేస్తున్నారని చెప్పారు. మన సామర్థ్యం, తెలివితేటలను ప్రజల కోసం ఉపయోగించుకోవాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. దీనికి తోడు, పరిశోధనల కోసం ప్రభుత్వం మెడికల్ డేటాను కూడా అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పుడు టారిఫ్‌లు, వ్యాపార సమస్యలు, యుద్ధాలతో ప్రపంచం సతమతమవుతున్నప్పటికీ, ఇది ఇన్నోవేటర్స్, స్టార్టప్‌లు ఏర్పాటు చేసుకోవడానికి సరైన సమయం అని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఆవిష్కరణలు, కొత్త ఆలోచనలు పుట్టుకొస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. యూరియా సరఫరాలో జియో పాలిటిక్స్, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎర్ర సముద్రంలో నౌకాయనం నిలవడంతో యూరియా ఇంపోర్ట్ ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో సరఫరా లేదని చెబుతూనే మరోపక్క యూరియా పక్కదారి పడుతోందని ఆరోపణలు చేయడం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. యూరియా దిగుమతులు లేక దేశీయంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో లేక నెలకొన్న కొరతపై వాస్తవాలు దాచిపెడుతున్నారని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో యూరియా కొరత నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం కిషన్ రెడ్డి స్థాయికి తగదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రంగంలోకి కేసీఆర్!

-మొదటిపేజీ తరువాయి

మియాపూర్‌లోని నరేన్ గార్డెన్స్‌లో నేతలు, కార్యకర్తలతో కేటీఆర్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి పార్టీ ఇన్ ఛార్జ్‌ను కేటీఆర్ ప్రకటించనున్నారు. అయితే 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం అరికెపూడి గాంధీ.. బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. అలాగే వివిధ నియోకవర్గాల కేడర్‌తో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి.. ఇన్‌ఛార్జ్‌లను నియమించాలని ఇప్పటికే ఆ పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ ముఖ్యనేతల సమావేశంలో ఆదేశించినట్లు ఓ చర్చ అయితే సాగుతోంది.

## వరి బోనస్ ఎప్పుడు

**అదిలాబాద్ :** జిల్లాలో 2024-25 రబీ సీజన్‌లో 345 కొ నుగోలు కేంద్రాల నుంచి 1,97,590.920 (దొడ్డు 1,90,665.120, సన్న రకం 6,925.800) మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 34,004 మంది రైతుల నుంచి పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు చేశారు. వీటికిగాను రైతుల అకౌంట్లలో 54,76,57,616 రూపాయలు జమ చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలు సాగు చేసిన రైతులకు బోనస్ రూ. 500 ప్రకటించింది. కానీ ఈ సీజన్ గడిచినా బోనస్ డబ్బులు రైతుల అకౌంట్లలో జమ కాలేదు. రబీ సీజన్‌లో జిల్లాలోని 34,004 మం ది రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. ఇందులో 1041 మంది రైతులు రబీలో కూడా సన్నా లు సాగు చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు కామన్ రకానికి రూ. 2,300, ‘ఏ’ గ్రేడ్ రకానికి రూ. 2,320 మద్దతు ధర ప్రకటించగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రకటించిన విధంగా ‘ఏ’ గ్రేడ్ రకానికి క్వింటాలుకు ప్రభుత్వ మద్ధతు ధరతో పాటు రూ. 500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించి వానా కాలం సీజన్ లో అందజేసింది. కానీ రబీలో మాత్రం సీజన్ ముగిసి రెండు నెలలు దాటవస్తున్నా ఇంత వరకు దానీ ఊసే లేదు. జిల్లాలో 1041 మంది రైతులు సన్నాలు సాగు చేశారు. కొనుగోలు కేంద్రాలకు 69,258 క్వింటాళ్ల సన్న ధాన్యం విక్రయించి వారికి రావాల్సిన 3,46,29,000 రూపాయల కోసం ఎదురు చూస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు జిల్లాలోని నాలుగు ఏజెన్సీల ద్వారా జరిపారు. రైతులు బోనస్ కోసం ఆయా ఏజెన్సీల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వడ్లు సొసైటీ సెంటర్‌లో అమ్మి రెండు నెలలు దా టింది. ఇంత వరకు బోనస్ డబ్బులు అకౌంట్‌లో పడటం లేదు. 12 ఎకరా లు కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తే మొదట్ల గాలి దుమారం, వర్షాల వల్ల పంట బాగా నష్ట పోయిన. దిగుబడి తగ్గింది. సన్నాలకు ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ అయినా వస్తే తొందగానే వస్తే ఎంతో కొంత ఉపయోగపడుతుందనుకుంటే కండ్లు కాయలు కాచేలా ఎదురు చూడాల్సి వస్తోంది. ఇప్పటికైనా మా గోసను చూసి బోనస్ (రూ. 1,28,400) డబ్బులు అకౌంటులో జమ చేయుండ్రి... పెట్టుబడికి కష్టమవుతుంది...

## అంతకంతకు పెరుగుతున్న అప్పులు

“రోడ్లు వేస్తున్నాం. విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. మెడికల్ కాలేజీలు కడుతున్నాం. అందరికీ తాగునీరు అందిస్తున్నాం. దేశ సౌభాగ్యాన్ని సరికొత్త పుంతలు తొక్కిస్తున్నాం.. గడచిన పది సంవత్సరాలలో దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించాం. ప్రపంచ వేదికల మీద మన దేశానికి సమున్నత స్థానాన్ని కల్పించాం” ఇలానే ఉంటున్నాయి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు. మనదేశంలోనే కాదు, ప్రపంచ వేదికల మీద ఆయన ఇలానే మాట్లాడుతున్నారు.వాస్తవానికి ఆయన మాటల్లో కొంత నిజం ఉండొచ్చు. కానీ భారతదేశ అప్పులు మాత్రం అంతకంతకు పెరుగుతున్నాయి.. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన నాటు నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అప్పు రెండు వందల లక్షల కోట్లకు చేరుకుంది. ఇది దేశస్తుల జాతీయ ఉత్పత్తిలో 56.1 శాతానికి చేరుకుంది. కేంద్రానికి వివిధ రూపాలలో వస్తున్న ఆదాయంలో 37.32% రుణాలకు సంబంధించి చెల్లించాల్సిన వడ్డీలకే సరిపోతుంది. ఇదేదో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కాదు.. సాక్షాత్తు పార్లమెంట్ సాక్షిగా కేంద్రం వెల్లడించిన వివరాలు. 2015 -16 లో కేంద్రం అప్పులు 70.88 లక్షల కోట్లు ఉండగా.. గడచిన పది సంవత్సరాలలో అది 18,190 శాతం పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో రుణాలకు సంబంధించిన నిష్పత్తి 51.5 నుంచి 56.1 శాతానికి చేరుకుంది. దశాబ్ద కాలంలో కేంద్రం 100 లక్షల కోట్లకు మించి అప్పు చెల్లించింది. ఇందులో అసలు 32.61 లక్షల కోట్లు కాగా.. వడ్డీ 85.17 లక్షల కోట్లు కావడం విశేషం. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో వడ్డీలకు సంబంధించిన చెల్లింపుల కోసం 2015 -16లో 36.96% ఉండగా.. ఇప్పుడు ఏకంగా అది 37.32 శాతానికి పెరిగింది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే అప్పులలో తమిళనాడు 9.55 లక్షల కోట్లతో మొదటి స్థానంలో ఉంది. 8.57 లక్షల కోట్లతో ఉత్తర్ ప్రదేశ్ రెండవ స్థానం, మహారాష్ట్ర 8.12 లక్షల కోట్లతో మూడో స్థానంలో ఉన్నాయి.కేంద్రం అప్పులు 200 లక్షల కోట్లకు చేరిన నేపథ్యంలో ప్రతిపక్షాలు ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోంది.

# మణుగూరులో బూడిద బతుకులు

# మసిబారుతున్న పల్లెలు

ఖమ్మం : భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం వెలుగులతో పాటు సమీప గ్రామాలకు వ్యర్థాలను పంచుతోంది. పొగ ద్వారా వచ్చే వాయు కాలుష్యానికి తోడు బొగ్గుమండించగా మిగిలిన బూడిద ప్రజలను కమ్మేస్తుంది. ప్ర జలతో పాటు పశువులు సైతం అనారోగ్యానికి గురవుతున్నాయి. పల్లెల నుండి పచ్చని చెట్ల వరకుబూడిద కమ్మేయడంతో ఎండి పోతున్నాయి. పంట లు సైతం వేయలేకపోతున్నా మని రైతులు గగ్గోలు పెడుతున్నారు. గ్రీన్ బెల్టు ఏర్పాటు, రక్షణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మ కునీరెత్తినట్లు వ్య వహరిస్తున్నా రనీ, చర్మ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు దీర్ఘకాలిక రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటు (బిటిపిఎస్) పరిసర గ్రామాల ప్రజల ఇబ్బందుల పై విజయ క్రాంతి పరిశీలనాత్మక కథనం... ఎక్కడైనా పరిశ్రమలు వ స్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెంది, స్థానికులకు ఉపాధి అవకాశాలు వస్తాయి.కానీ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న బి టి పి ఎస్ పరిసర పల్లెలకు పరిశ్రమ శాపంలా మారిందని గ్రామాలలో కాలుష్యం భయాం దోళనలు రేకెత్తిస్తోందని, థర్మల్ స్టేషన్ నుంచి వెలువడే పొగ, బూడి ద వల్లవాయు, జల కాలుష్యం ఏర్పడు తోం దని స్థానికులు చెబుతున్నారు. రోజుకు వం దల సంఖ్య లో లారీల ద్వారా బూడిద తరలింపు జరపడం వ ల్ల చుట్టుపక్కల గ్రామాల్లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థితికి చేరిందని వాపోతున్నారు.ప్లాంట్ చిమ్నీల నుంచి వెలువడే పొగ ఉ క్కిరి బిక్కిరి చేస్తుండ గా బూడిద వ్యర్థాలు గాలిలో కలసి కాలుష్యం పెరిగి పచ్చటి పల్లెలను బూడిద కమ్మే స్తోంది. థర్మల్ ప్లాంట్ నుంచి వెలువడే వాయుకాలుష్యం దెబ్బకు పరి సర గ్రామాలు విలవిల లాడు తుండగా ఆయా కాలుష్య కారకాలను పీల్చుకుని ప్రజ లు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇక పశు పక్ష్యాదుల సంగతి సరే సరి. విష పూరిత కాలుష్య రేణువులు వెలు వడకుండా చర్యలు చేపట్టాల్సి ఉన్నా..బిటిపి ఎస్ అధికారుల పట్టింపులేని తనంతోనే తమకు ఈ ఇబ్బందులు ఎదురవు తున్నాయని బాధిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర్నాలు, ఆం దోళనలు చేసి నప్పుడు ప్రజా ప్రతినిధుల సమక్షంలో హామీలుఇస్తున్నా.. ఆ త ర్వాత వాటిని తుంగలో తొకడం షరామామూలైందని మండి పడుతున్నారు... కళ్లు, ఒళ్లు మండి పోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.భద్రాద్రి పవర్ ప్లాంట్ నుండి వెలు వడుతున్న బూడిద (యాష్) తరలించే బూడిద ట్యాంకర్లే ప్రధాన రహదారి నిండా దర్శనమిస్తున్నాయి. వాటి మూలంగా అనేక ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి. ట్యాంకర్ల నుండి వెలువడుతున్న బూడిదతో పీల్చేగా లి... తినే తిండి.. తాగే నీరూ కలుషితమై ప్రజలను అనారోగ్య పాలు చేస్తోంది. శ్వాసకోశ సంబంధించిన వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులతో జీవితాలు మసకబారి పోతున్నా యి.చివరకు పరిసర గ్రామాల ప్రజల ఇక్కట్లు బూడిద ముసిరిన బతుకులుగా మారుతున్నాయి. బూడిద, దుమ్ము, ధూళి కారణంగా ఒంటిపై దద్దుర్లు , చర్మంపై మచ్చలు వస్తున్నాయని, ప్రజలు ఆగ్రహిస్తున్నారు. పరిశ్రమ ప్రభావిత గ్రామాలో యాజమాన్యం తో పాటు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వారం వారం వైద్య పరీక్షలు చేయా ల్సి ఉన్నా గ్రామాల్లో ఆపరిస్థితి కనిపించడం లేదని. ప్రారంభంలో కొంత కాలం సీఎస్ ఆ ర్ కింద యాజమాన్యం మొక్కుబడి శిబిరా లు నిర్వహిం చినా.. ఇప్పు డు తమ వైపు కన్నెత్తి చూడటం లేదనిబాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్లాంట్ నుండి వెలబడుతున్న యాష్ కా రణంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అ నేక ఇబ్బందులకు గురవుతున్నారు. త్రాగే మంచి నీటి నుండి పండించే పంటల వరకు ప్రజలుఇబ్బందులను పడుతున్నారు.



పరిసర గ్రామాలైన చిక్కుడు గుంట, దమక్క పేట, సాంబాయి గూడెం, రాయిగూడెం, పో తిరెడ్డిపల్లి, ఏడుల్ల బయ్యారం, సీతారాంపు రం, ఉప్పాక, బొమ్మరాజుపల్లి తదితర గ్రా మాల ప్రజలు నిత్యం బూడిదతో సహ జీవ నం చేస్తున్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా పవర్ ప్లాంట్ ను కొనసాగించాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదే శాలు ఉన్నప్పటికీ వాటిని పాటించడం లో బిటిపిఎస్ అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. నిత్యం మంచు దుప్పటిలా గ్రామాలన్నీ బూడిదతో దర్శనమిస్తున్నాయి. వ చ్చని చెట్లు బూడిదపారి నల్లగా మారిపోతున్నాయి.వరి, ప త్తి, మిరప సాగు చేసే రైతుల కు దిగు బడులు తగ్గి అర్థం కాని పంట తెగుళ్లతో నష్ట పోతున్నామని ఆందోళన చెందు తున్నా రు . ఈ విషయంపై రాజ కీయనాయకులు, పలువురు ప్రకృతి ప్రేమికులు పలు మార్లు చర్యలు తీసుకోవాలని కోరిన కాలుష్య సమస్యను అరికట్టడంలో ప్లాంట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటి కైనా పవర్ ప్లాంట్ యాజమాన్యం స్పందించి గ్రామాలలో కా లుష్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# సంపాదకీయం

## అరెస్ట్ అయితే ఔట్

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు రభస చేశాయి. నేరారోపణలు ఎదుర్కొంటూ రిమాండ్‌లో ఉండేవారు.. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో కొనసాగరాదంటూ ప్రభుత్వం కొత్త బిల్లును పార్లమెంట్ ముందుకు తెచ్చింది. పోలీసు కస్టడీలోకి వెళ్లిన 30రోజుల్లో రాజీనామా చేయాలి.. లేకపోతే పదవి దానంతట అదే పోతుందన్నది కొత్త బిల్లు ముఖ్యాంశముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే.. తీవ్రమైన అవినీతి, ఇతర నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు.. 30 రోజుల కంటే ఎక్కువగా పోలీసు కస్టడీలో ఉంటే ఆ మరుసటి రోజు నుంచి వారి పదవి ఉండదు. ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులందరికీ ఈ నిబంధన వర్తింపచేయనున్నారు. 5 ఏళ్ల కంటే ఎక్కువ శిక్ష పడే నేరారోణలు కలిగిన వారందరికీ ఈ నిబంధన వర్తింప చేయాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. దీనిపైనే ఇండియా అలయెన్స్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది.నేరం నిరూపణ అయ్యే వరకూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతివ్యక్తి అనుమానితుడు మాత్రమే.. నేరారోణపులు ఎదుర్కొంటున్న వ్యక్తికి నిష్పాక్షికమైన విచారణ కోరుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఆర్టికల్ 21లో ఇది ఓ భాగం. కానీ ఈ కొత్త బిల్లు నేరు నిరూపణ, శిక్ష లేకుండానే... కేవలం ఆరోపణల మీద అరెస్ట్ అయినా సరే... పదవి వదులు కోవాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. ఆర్టికల్ 21 ప్రతివ్యక్తికీ జీవించే హక్కును, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని కల్పించింది. నేరారోపణలు ఉంటే ఫెయిర్ ట్రయల్ పొందే హక్కు కల్పించింది. అలాగే ఆర్టికల్ 14 చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానులే అని చెబుతోంది. ఇప్పుడు తీసుకొచ్చే రాజ్యాంగ సవరణతో ఈ ప్రాథమిక హక్కులకే భంగం కలుగుతుందని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.ప్రస్తుతం ఉన్న వెసులుబాటు.. అనేక సమస్యలకు కారణం అవుతోందని కేంద్రం చెబుతోంది.ఓ ముఖ్యమంత్రి జైలుకు వెళితే.. పరిపాలన అంతా కుంటుపడుతుంది. సీఎం జైలులో ఉంటే కేబినెట్ సమావేశాలు జరగవు. ఫైళ్లు ముందుకెళ్లవు. శాసన వ్యవహారాల్లో పాల్గొనలేరు.ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మంత్రివర్గం సమిష్టిగా బాధ్యత వహిస్తుందని రాజ్యాంగం చెబుతోంది. కానీ ఇలా నిర్బంధంలో ఉన్న వారు చేసే పనులు రాజ్యాంగ పరంగా నైతికమేనా అన్న ప్రశ్న తలెత్తుతుంది.తీవ్రమైన నేరాలు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు అత్యున్నత పదవుల్లో కొనసాగితే.. అవన్నీ సాధారణం అనే భావన పెరిగిపోతుంది. ఇంతటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వ్యవస్థలను నడిపిస్తుంటే ప్రజల్లో ఆ సంస్థల పట్ల విశ్వాసం దెబ్బతింటుంది.ఇప్పుడు ప్రతిపాదించిన బిల్లు చట్టరూపంలోకి వస్తే..నెలరోజులకు మించి కళంకితులు పదవుల్లో ఉండే అవకాశం లేదు. దీనిని రాష్ట్ర, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులతో పాటు.. ప్రధానిని కూడా దీని పరిధిలోకి తీసుకొచ్చామని కేంద్రం చెబుతోంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 ప్రధాని నియామకం, మంత్రిమండలి గురించి చెబుతుంది. మంత్రిమండలిలో అనర్హతపై చర్చించే ఆర్టికల్ 75, క్లాజ్ 5కు ఇప్పుడు సవరణ ప్రతిపాదించారు. దీని ప్రకారం క్లాజ్ 5ం చేరుస్తారు. ప్రతిపాదిత బిల్లులో కేంద్రమంత్రి వర్గంలోని సభ్యుడు నేరారోపణల కారణంగా ఐదు సంవత్సరాలకు పైబడి శిక్ష పడే నేరంలో నెలరోజుల పాటు కస్టడీలో ఉంటే... ప్రధాని సిఫారసుతో అతన్ని 31 వరోజు రాష్ట్రపతి తొలగించాలి.ఇదే పరిణామాలతో ప్రధానమంత్రి ఐదేళ్ల పైబడి శిక్ష పడే నేరారోపణలు ఎదుర్కొంటూ.. 30 రోజులకు పైబడి కస్టడీలో ఉన్నట్లైతే.. ఆయన స్వయంగా రాజీనామా చేయాలి. లేనిపక్షంలో 31వరోజు నుంచే ప్రధాని పదవి ఉండదు.ఆర్టికల్ 164 లోని ముఖ్యమంత్రి నియామకానికి సంబంధించి 4వ క్లాజ్‌కు అదనంగా 4ం జతపరుస్తారు. దీని ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర మంత్రులను ముఖ్యమంత్రి సిఫారసుతో గవర్నర్ 31వ రోజు తొలగిస్తారు. అలాగే ఈ విధమైన ఆరోపణలు ఎదుర్కొనే ముఖ్యమంత్రి నెలరోజులలోపు రాజీనామా చేయకపోతే.. 31వ రోజు నుంచి సీఎంగా పరిగణించరు.ఇదే పద్ధతిలో ఆర్టికల్ 239ంంలో 5వ క్లాజ్ ను సవరించి ఢిల్లీ ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులకు ఇదే వర్తింపచేస్తారుచూడటానికి నైతిక స్ఫూర్తితో .. పాలనా వ్యవస్థలను సంస్కరించేందుకు తెచ్చిన గొప్ప సంస్కరణగా ఇది కనబడుతున్నా.. దీనిపై పెద్ద రాజకీయం ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. అందుకే వాళ్లు ఆ స్థాయిలో దీనిని వ్యతిరేకించారు. ప్రతిపక్షాల గొడవకు పార్లమెంట్‌లోకి మార్షల్స్ రావలసి వచ్చింది. బిల్లును చించి... హోంమంత్రిపైకి కూడా విసిరారు. ఇంత తీవ్రంగా వాళ్లు వ్యతిరేకించడానికి కారణం కూడా ఉంది.ఇది ప్రతిపక్షాలను అణగదొక్కే ఉద్దేశ్యంతో తెచ్చిన బిల్లు అని ఆ పార్టీలు అంటున్నాయి. అధికార పక్షం ఏదైనా రాష్ట్రంలో అధికారంలోకి రావడం సాధ్యం కాకపోతే.. ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకుని సీఎంలను మార్చేస్తారు.అరెస్ట్ అయిన వారు నేరస్తులు కాదు. నేరం నిరూపితం అయ్యే వరకూ నిందితులు అంతా నిర్దోషులే. 30రోజుల్లో ఆటోమేటిక్‌గా పదవి నుంచి తొలగించడం అంటే నేరం చేయకుండానే శిక్ష విధించడంకేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ పేట్రేగిపోతాయి. ఇప్పటికే.. వాటిని రాజకీయాల కోసం వాడుతున్నారన్న విమర్శలున్నాయి. ఈ చట్టం వస్తే.. అది మరో రాజకీయ అస్త్రం అవుతుంది.ప్రభుత్వాలను అస్థిర పరచడం కోసం.. ఈ ఏజెన్సీల ద్వారా అరెస్టులు చేసి రిమాండ్‌కు పంపుతారు. ఈలోగా ప్రభుత్వాలను మార్చేస్తారు.

# కొత్త పొద్దులో తపాలాభారతి




ఘన చరిత్ర కలిగిన తపాలా శాఖ ఎట్టకేలకు నిద్రావస్థను వీడి ప్రైవేట్ కొరియర్ సంస్థలతో పోటీకి దీటుగా డిజిటలైజేషన్ వైపు అడుగులు వేస్తోంది. దశలవారీగా దేశమంతటా పోస్టాఫీసుల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్ ప్రక్రియ చేపట్టారు. నగదు రహిత ఆన్‌లైన్ చెల్లింపులకు మార్గం సుగమమైంది. మరోపక్క లాభసాటి కాదనుకుంటున్న రిజిస్టర్డ్ పోస్టు విత్ ఎక్‌నాలెడ్జ్‌మెంట్ సర్వీసు ఈ నెలాఖరు నుంచి రద్దు చేస్తున్నారు. గతంలో రద్దు చేసిన రిజిస్టర్డ్ బుక్‌పోస్ట్ స్థానంలో ఈ ఏడాది మే 1 నుంచి జ్ఞాన్ పోస్ట్ సర్వీసును ప్రవేశపెట్టారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇ%-%కామర్స్ తరహాలో ఆదివారాలు, సెలవు రోజుల్లోనూ బట్వాడాకు పథకాలు రచిస్తున్నారు. లాభాలే లక్ష్యం చేసుకోకుండా, సామాన్యుడిపై భారం మోపకుండా సేవల నాణ్యతను పెంచడం ఇప్పుడు తపాలాశాఖ ముందున్న సవాలు. భారతదేశ తపాలా శాఖకు సుదీర్ఘ చరిత్ర ఉంది. బ్రిటిష్ ఇండియా గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్ 1774 మార్చిలో, ఈస్టిండియా కంపెనీ వాణిజ్య ప్రయోజనాల పరిరక్షణ కోసం మొదటిసారి తపాలా సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. లార్డ్ డల్‌హౌసి 1850లో ఏర్పాటు చేసిన పోస్టాఫీస్ కమిషన్ సిఫారసుల మేరకు 1854లో పోస్టాఫీస్ చట్టాన్ని తెచ్చారు. బెంగాల్ ప్రధాన కేంద్రంగా 700 పోస్టాఫీసులు హోంమంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో పనిచేసేవి. సంస్థాన ప్రాంతాలు సహా దేశమంతటా ఒకే టారిఫ్, పోస్టల్ స్టాంపులతో ఏకీకృత సేవలకు ఈ చట్టం వీలు కల్పించి ఆధునిక తపాలా వ్యవస్థకు పునాది వేసింది. నాటి నుంచి అంచెలంచెలుగా విస్తరిస్తూ దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోంది. తపాల సేవలకే పరిమితం కాకుండా, స్మాల్ సేవింగ్స్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకూ తపాలా శాఖ ద్వారా సేవలు అందుతున్నాయి. మారిన అవసరాలు, టెక్నాలజీని దృష్టిలో పెట్టుకుని 2023లో ఇండియన్ పోస్టాఫీస్ చట్టాన్ని కొత్తగా తెచ్చారు. 2024 జూన్ 18 నుంచి అమలులోకి వచ్చిన ఈ చట్టం ద్వారా డిజిటల్ ఎలక్ట్రానిక్ సాంకేతికతకు అనుగుణంగా ప్రభుత్వ ఆమోదంతో తగిన నిర్ణయాలు తీసుకోవడానికి పోస్టల్ డైరెక్టర్ జనరల్‌కు అధికారాలు కట్టబెట్టింది. పాత చట్టంలో ప్రతి నిర్ణయానికీ పార్లమెంటరీ ఆమోదం పొందాల్సి వచ్చేది. సిబ్బంది జవాబుదారీకి సంబంధించి కొత్త చట్టంలో వెసులుబాటు కల్పించడంపై ఆక్షేపణలు వచ్చాయి. తపాలా ద్వారా పంపే వస్తువుల నష్టం, ఆలస్యం, సరైన చిరునామాదారుకు చేర్చకపోవడం వంటి పొరపాట్లకు సిబ్బంది జవాబుదారీతనం నుంచి తప్పించారు. దురుద్దేశపూర్వకంగా తప్పు చేసే వారికి మాత్రం ఇది వర్తించదు. లయబిలిటీ క్లాజును తొలగించడం సిబ్బందిలో ఉపేక్షకు, నిర్లక్ష్యానికి దారితీయవచ్చనే విమర్శలు వచ్చాయి. సర్వీసుల నాణ్యతపై కూడా ప్రతికూల ప్రభావం పడవచ్చు. డిజిటల్ చెల్లింపులకు ఇంతకాలానికి పోస్టాఫీసుల్లో వెసులుబాటు కలిగింది. అయితే కొత్త టెక్నాలజీకి పూర్తిగా సిబ్బంది సన్నద్ధం కాకపోవడం, అన్ని పోస్టాఫీసుల్లో అప్‌డేషన్ పూర్తికాకపోవడంతో సర్వీసులు నత్తనడకన సాగుతున్నాయి. మరో పక్క యాభై ఏళ్లుగా అందుబాటులో ఉన్న రిజిస్టర్డ్ పోస్ట్ విత్ ఎక్‌నాలెడ్జ్‌మెంట్ సర్వీసును 2025 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఉపసంహరించుకుంటున్నారు. ఈ సర్వీసును స్పీడ్ పోస్ట్‌లో విలీనం చేస్తున్నట్లు తపాలాశాఖ ప్రకటించింది. ప్రైవేట్ కొరియర్ సంస్థ పోటీ కారణంగా రిజిస్టర్డ్ పోస్టుల సంఖ్య 25 శాతం తగ్గింది. దీనికి తోడు డిజిటల్ ఎడాప్షన్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారట. ఇప్పటివరకూ లీగల్ నోటీసులను, ఉద్యోగ నియామక పత్రాల వంటి డాక్యుమెంట్లను రిజిస్టర్డ్ పోస్టు ద్వారానే పంపేవారు. ఈ సర్వీసు ద్వారా పొందే ఎక్‌నాలెడ్జిమెంట్‌కు చట్టబద్ధత ఉంది. కోర్టులు కూడా నోటీసు అందినదానికి దీన్ని రుజువుగా పరిగణించేవి. స్పీడ్ పోస్ట్ ఎక్‌నాలెడ్జ్‌మెంట్‌కు ఈ విధమైన చట్టబద్ధత ఉంటుందా అనేది తేలాల్సి ఉంది. స్పీడ్ పోస్ట్ టారిఫ్, దూరాన్ని బట్టి మారుతుంది. కనుక కస్టమర్లపై అదనపు భారం పడుతుంది. గతంలో రద్దు చేసిన రిజిస్టర్డ్ ప్రింటెడ్ బుక్ పోస్ట్ స్థానే 2025 మే 1వ తేదీ నుంచి జ్ఞాన్ పోస్ట్ పేరుతో కొత్త పోస్టల్ సర్వీసును అందుబాటులోకి తెచ్చారు. అయితే జ్ఞాన్ పోస్ట్‌కు తగినంత ప్రచారం కల్పించ చకుండా గుట్టుగా ఉంచడంతో రచయితలు, పబ్లిషర్ల వినియోగానికి పూర్తిగా రాలేదు. యూనివర్శిటీలు, గుర్తింపు పొందిన బోర్డుల స్టడీ మెటీరియల్‌ను పోటీ పరీక్షల రాసేవారు చదివే పాఠ్యపుస్తకాలను జ్ఞాన్ పోస్ట్ ద్వారా పంపవచ్చు. సామాజిక, సాంస్కృతిక, మత అంశాలతో ప్రచురించిన పుస్తకాలను ఈ జ్ఞాన్ పోస్ట్ ద్వారా చేరవేయవచ్చు. 300 గ్రాముల వరకు రూ.20తో మొదలయ్యే టారిఫ్ 5 కిలోలకు గరిష్ఠంగా రూ.100 వసూలు చేస్తారు. జీఎస్టీ అదనం. పీరియాడికల్స్‌ను మాత్రం అనుమతించరు. రచయితలు, ప్రచురణకర్తలకు కాస్తంత ఊరట కలిగించే జ్ఞాన్ పోస్ట్ సర్వీసులకు పలుచోట్ల తపాలా సిబ్బంది మోకాలడ్డుతున్నారు. ఒక పుస్తకం మాత్రమే పంపాలనీ, నాలుగువైపులా బుక్ పాకెట్ తెరచి ఉంచాలనీ, ఇలా ఎవరికి తోచిన రూల్స్ వారు చెప్తూ వేధిస్తున్నారు. ఐదు కిలోల వరకు పంపే వెసులుబాటును నీరుగారుస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాలి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ%-%కామర్స్ సంస్థలతో పోటీపడేందుకు తపాలాశాఖ సన్నద్ధమవుతోంది. ఇప్పుడు ఒక షిఫ్ట్‌లోనే పోస్ట్‌మెన్ బట్వాడా విధులు నిర్వర్తిస్తున్నారు. దీన్ని మూడు షిఫ్ట్‌లకు పెంచి, ఆదివారాలు, సెలవు రోజుల్లో కూడా బట్వాడా చేసి ఆదాయం పెంచుకోవాలని తపాలాశాఖ యోచిస్తోంది. దీంతో పాటు ఇతర ఆదాయం పెంపు మార్గాలపైనా తపాలా శాఖ దృష్టి పెట్టనుంది. లాభసాటిగా లేని గ్రామీణ పోస్టాఫీసులను మూసివేయడమో, సమీప పోస్టాఫీసుల్లో విలీనం చేయడమో జరగవచ్చు. అంతగా వినియోగంలో లేని మనియార్డర్, పోస్ట్‌కార్డ్, ఇన్‌ల్యాండ్ లెటర్ మునుముందు రోజుల్లో కనుమరుగు కావచ్చు. శాశ్వత ప్రాతిపదికన సిబ్బంది నియామకాలను చేపట్టి, భవనాల వంటి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించినప్పుడే తపాలా శాఖ ఆశించిన లక్ష్యాలు సాధించగలదు.

# ముంబై చేస్తున్న హెచ్చరిక!



ప్రణాళికాబద్ధంగా లేని పట్టణీకరణను పరిహసిస్తూ తరచు ప్రకృతి వైపరీత్యాలు విరుచుకు పడుతున్నా పాలకులు మేల్కొనటం లేదనటానికి మళ్లీ నీట మునిగిన ముంబై మహానగరమే సాక్ష్యం. ముంబై దక్షిణ ప్రాంతంలో గురువారం ఉదయానికి 24 గంటల వ్యవధిలో ఏకధాటిగా 300 మి.మీ., పశ్చిమ శివారు ప్రాంతంలో 200 మి.మీ. వర్షం కురిసిందంటే కుంభవృష్టి ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. నిన్నటికి దాదాపు ప్రశాంతంగానే ఉన్నట్లు కనబడిన ఆ మహానగరం, మళ్లీ భారీ వర్షాలుంటాయన్న హెచ్చరికలతో బెంబేలెత్తుతోంది. ఏటా వర్షాకాలంలో కనీసం ఒక్కసారైనా వరదలు ముంబైని పలకరించటం ఆనవాయితీ. ఈసారి మే నెలలోనే ఒక రోజు నడుంలోతు వరదల్లో నగరం నానా యాతనలూ పడింది. ఆ నెలలో కొత్తగా ప్రారంభమైన వొర్లి మెట్రో స్టేషన్ భారీ వరదతో వణికిపోయింది. రెండు నెలలు గడిచాయో లేదో మళ్లీ నగరానికి కుంభవృష్టి తప్పలేదు. నిరుడు 21 దఫాలు 100 మి.మీ. వర్షం పడిందని గణాంకాలు చెబుతున్నాయి. వాతావరణంలో పెనుమార్పులు విపత్తుల తీవ్రతను పెంచాయి. అస్తవ్యస్త పట్టణీకరణ ఈ సమస్యను వందల రెట్లు పెంచింది. ఈసారి వర్షాలవల్ల సబర్బన్ రైళ్లు, సినీతారలు నివసించే ప్రాంతాలు సైతం వరద నీటన మునిగాయి. ఇటీవలే ఆర్భాటంగా ప్రారంభించిన మోనోరైల్ సైతం భారీ వర్షాలతో విద్యుత్ సరఫరా అందక గంటసేపు నిలిచిపోయింది. చివరకు అద్దాలు బద్దలుకొట్టి వందమంది ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకురావాల్సి వచ్చింది. ముంబై తూర్పు శివారులోని మీఠి నది ఆ మహానగరంపై విరుచుకుపడింది. అయిదు రోజులపాటు వరసగా కురిసిన వర్షాలతో ఆ నది కట్టు తెంచుకుని అటువైపుగల రైల్వే ట్రాక్‌లన్నిటినీ ముంచెత్తింది. అరేబియా సముద్రం భారీ కెరటాలతో అల్లకల్లోలంగా ఉండటంతో దానిలో కలవాల్సిన మీఠి వరద నీరు కాస్తా వెనక్కొచ్చి నగరంలోని అనేక ప్రాంతాలను జలమయం చేసింది. హైదరాబాద్ నగరంలో మూసీ మాదిరిగా ముంబైలో మీఠి నదిని కూడా మురికిమయం చేశారు. అందులో 70 శాతం మురికినీరు కాగా, 30 శాతం చెత్తాచెదారం, 10 శాతం పారిశ్రామిక వ్యర్థాలు కలుస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలుగా కనబడుతున్నవన్నీ సారాంశంలో మానవ తప్పిదాల పర్యవసానం. గత యేభైయ్యేళ్లుగా నగరాన్ని విస్తరించుకుంటూ పోవటమే తప్ప అందుకు తగిన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టినవారు లేరు. అలాగని మీఠి నది ప్రక్షాళనకు ప్రయత్నాలు జరగ లేదని కాదు. 2013%-%23 మధ్య బృహన్ ముంబై కార్పొరేషన్ (బీఎంసీ) రూ. 2,000 కోట్లు వ్యయం చేసింది. కానీ చివరకు తాజా వర్షాల ధాటికి మురికి నీటితో, ప్లాస్టిక్ వ్యర్థాలతో నివాస ప్రాంతాలన్నీ నిండిపోయాయి. 70వ దశకం వరకూ పరిశుభ్రంగా ఉండే ఆ నది మురికి కూపంగా మారిందంటే పాలకులు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే కారణం. భౌగోళికంగా ముంబై తీరం పశ్చిమ కనుమలకు దగ్గరలో ఉంది. వాటివల్ల నైరుతి రుతుపవనాల్లో గాలుల తీవ్రత హెచ్చుగా ఉంటుంది. అందుకే ఏటా భారీవర్షాలు, వరదలు తప్పవు. దేశ ఆర్థిక రాజధానిగా, ఢిల్లీ తర్వాత అత్యధిక జనసాంద్రత గల నగరంగా ముంబై మన దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణప్రదమైనది. దేశ జీడీపీలో ఆ నగరం వాటా దాదాపు 7 శాతం. కానీ వరదలు ముంచుకొచ్చిన ప్రతిసారీ మౌలిక సదుపాయాలు దెబ్బతినటం, ఉత్పాదకత పడకేయటం రివాజైంది. పునర్నిర్మాణానికి ఏటా రూ. 550 కోట్ల వ్యయమవుతోంది. నిజానికి ఈ సంక్షోభం అక్కడే కాదు... దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పాలకులనూ పునరాలోచనకు పురిగొల్పాలి. నగర నిర్మాణాల్లో ఎలాంటి మెలకువలు తీసుకోవాలో, పెద్ద నగరాల నిర్మాణంపై మోజువల్ల చివరకు జరిగేదేమిటో గ్రహించేలా చేయాలి. కానీ అదెక్కడా కనబడదు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని అమరావతి తాజా వర్షాలకు ఎంత దయనీయ స్థితిలో పడిందో కనబడుతూనే ఉంది. పెద్ద నగరాల నిర్మాణంవల్ల జనసాంద్రత పెరిగి మౌలిక సదుపాయాల కల్పన వ్యయమవుతుందనీ, పైగా అభివృద్ధి మొత్తం ఒకే చోట కేంద్రీకరించటం వల్ల ఇతర ప్రాంతాలు ఎప్పటికీ ఎదుగూబొదుగూ లేకుండా ఉండిపోతాయనీ నిపుణులు హెచ్చరిస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు తలకెక్కటం లేదు. మన కోసం ప్రకృతి మారదు. మనమే దానికి అనుగుణంగా మారాలన్న స్పృహ పాలకులకు కలగాలి. మళ్లీ మళ్లీ మునుగుతున్న ముంబై మహానగరాన్ని చూసైనా గుణపాఠం నేర్వకపోతే భవిష్యత్తు క్షమించదు.

# టీడీపీ జెండా దిమ్మ ధ్వంసం..





**టిడిపి జెండాను తొలగించిన దోషులను పట్టుకొని శిక్షించాలి..**

**బెల్లంపల్లి,ఆగస్టు24(సూర్యరేఖ)** బెల్లంపల్లి బెల్లంపల్లి పట్టణంలోని 27వ వార్డు అనుమాను బస్తీ చౌరస్తా గ్రంథాలయం ముందు ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన జెండాను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.దీంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.టిడిపి నిరసనలు వ్యక్తం చేశారు.ఈ ఘటనపై టిడిపి పట్టణ అధ్యక్షులు టి.మణిరామ్ సింగ్ తీవ్రంగా ఖండించారు.స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్థాపించిన పార్టీ జెండాలను తొలగించడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానం అన్నారు.ఏ పార్టీ వారైనా ప్రజల సంక్షేమం గురించి పనిచేసేందుకు పోటీ పడలే తప్ప,పార్టీ జెండాలను తొలగించడం సరి అయినది కాదని మండిపడ్డారు.వెంటనే నిందితుడిని గుర్తించి పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.చౌరస్తాలో సిసి పుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు ఈ సందర్భంగా కోరారు.టిడిపి కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకొని నిరసనలు వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓ.జీవరత్నం మండల ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ సిహెచ్.రమేష్,ఏం. గోపాల్ బి.సత్యనారాయణ గైని తిరుపతి,ఎస్.కె. అస్గర్ భాష,ఆర్.గంగాధర్ గౌడ్,కొత్తూరు నారాయణ, మేకల రాజయ్య ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి. హసన్, ఎస్.రవి మేకల నర్సింగ్,పోతుల రాములు, తదితరులు ఉన్నారు.

## శ్రావణ గాయత్రీ మహాయజ్ఞం,ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్





**ఉప్పల్,ఆగస్టు24 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని ఈస్ట్ కళ్యాణపురిలో ఉప్పల్ ఆర్యసమాజ్ తపస్య ఫౌండేషన్ ఆచార్యవేద సింధువారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రావణ గాయత్రి మహాయజ్ఞంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి చరిత్ర పై క్విజ్,ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్ కి విజేతలుగా గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...శ్రావణ గాయత్రీ మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులందరికీ గాయత్రి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని,తపస్య ఫౌండేషన్ ఆచార్యవేద సింధు వారు ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తపస్య ఫౌండేషన్ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య కార్యదర్శి బొల్లా విజయ్ కుమార్, కోశాధికారులు పత్తిపాక లక్ష్మణ్,గంగాధర్ మహాజన్, మహేందర్ జైస్వాల్,పండిత్ విజయ్ కుమార్ మహిళలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం





**పరమేశ్వర్ రెడ్డి పిలుపుతో ఉప్పల్ నుండి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు..**

**ఉప్పల్,ఆగస్టు24 (సూర్యరేఖ)** మేడ్చల్ -మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఆదివారం జరిగిన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా మేడ్చల్ కు తరలి వెళ్లారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులు ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,లు హాజరై ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ ఏమ్మెల్యే,లు మలిపెద్ది సుధీర్ రెడ్డి,కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ కూకట్ పల్లి,కుత్బుల్లాపూర్ ఇంచార్జ్,లు వజ్రేష్ యాదవ్,బండి రమేష్,కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి,లు పాల్గొన్నారు.

## నేడు సంతాప సభ..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు24(సూర్యరేఖ)**కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా సీనియర్ నాయకులు దివంగత వాయిల్ల ప్రభాకర్ గౌడ్ (సిపిఐ ప్రభాకర్)అకాల మరణం కుటుంబానికి,పార్టీకి తీరని లోటు అని అలాంటి కార్యకర్తను స్మరించుకుంటూ కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ డివిజన్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 25న సోమవారం మధ్యాహ్నం గం 12:30 ని.లకు కార్వాన్ కేసరి హనుమాన్ గుడి బస్ స్టాప్ వద్ద గల ఎస్.ఆర్.బంక్వెట్ హాల్ యందు సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఓ ప్రకటనలో తెలిపారు.

## మాజీ సైనికులకు స్థలం కేటాయించాలి..

**భీమ్ రెడ్డి.**



**కామారెడ్డి,ఆగస్టు24(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలోని మాజీ సైనికుల భవన నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిలో స్థలాన్ని కేటాయించాలని మాజీ సైనికుల సంఘం ప్రతినిధి భీమ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం బిక్నూర్ మండల కేంద్రంలో మాజీ సైనికుల సమావేశాన్ని నిర్వహించారు.ప్రభుత్వం మాజీ సైనికుల సేవలను వినియోగించుకోవాలని ఆయన అన్నారు.దేశం కోసం తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు.తమకు భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మాజీ సైనికులు పాల్గొన్నారు

## శ్రావణమాస పొలాల అమావాస్య ప్రత్యేక పూజలు..

**ఉప్పల్ బగాయత్ లోస్వయంభూ వెలసిన శ్రీకాలబైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..**





**ఉప్పల్,ఆగస్టు24(సూర్యరేఖ)** శ్రీకాళీ సమేత కాలభైరవాయ నమః స్వయంభూ శ్రీకాలభైరవ ఆలయం స్వయంభుగా వెలసి భక్తుల కోరికలను నెరవేర్చి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు అందుకుంటున్న కాలభైరవ స్వామి ఆలయం నందు శనివారం శ్రావణమాస పొలాల అమావాస్య సందర్భంగా స్వామి వారికి ఉదయ పంచామృత అభిషేకం,మహా హారతి, హెూమం,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సుమారు 30 జంటలు అమావాస్య హెూమాలలో పాల్గొన్నారు. పొలాల అమావాస్య సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తులు కూష్మాండ దీపారాధన కాకర,నారికేల,కంద,దీపారాధన చేసి భైరవ అనుగ్రహంతో పాటు ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ఆశీర్వాదాలు తీసుకొని అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పూజల ప్రభాకర్ షామీర్ పేట్,రాకేష్ రెడ్డి,షామీర్ పేట్,వినోద్ రెడ్డి,కంచ మీది శివయ్య,కమ్మ లక్ష్మణ్,పొట్లూరి ఉపేందర్,బొమ్మల సుధాకర్, ఏం.రమాకాంత్ రెడ్డి,ఈగ సంతోష్, రెడ్డిగారి సంజీవరెడ్డి,ఏలూరు నరసింహారెడ్డి,శ్రీస్వయంబు కాలభైరవ స్వామి దేవాలయ సేవాకమిటీ సభ్యులు అత్యధిక సంఖ్యలో కాలభైరవ స్వామి భక్తులు,ఉప్పల్ భగాయత్ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి





**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు24 (సూర్యరేఖ)** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఎల్బీనగర్ కొత్తపేట ప్రాంతంలో ఏర్పాటు చేసిన సెలూన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్,కార్వాన్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ),ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ శేఖర్ రెడ్డిల తో కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు.స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యేక పథకాలు,రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన ఓ దళితుడు యువకుడు ఉద్యోగం కోసం ఎదురు చూడకుంఢా స్వశక్తితో జీవనోపాధి పొందాలని పట్టుదలతో సెలూన్ షా ప్రారంభోత్సవం చేసుకోవడం అభినందనీయం అన్నారు. చదువుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కల్పించుకోవడం అభినందనీయం అన్నారు. మిత్రకృష్ణ మాట్లాదుతూ...యువత స్వయం ఉపాధి పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని యువత సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు అభిషేక్ మిత్ర,ఉమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ముదిరాజ్ భవన్ కు మహార్దశ..!





## పూర్తి స్థాయి అభివృద్ధికి కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హామీ

**ఉప్పల్,ఆగస్టు24(సూర్యరేఖ)** ఉప్పల్‌లోని ముదిరాజ్ భవన్‌కు మంచి రోజులు రాబోతున్నాయి.ఆధునిక హంగులతో భవనం అందుబాటులోకి రానుంది. ఉప్పల్ ముదిరాజ్ భవన్ ను గతంలో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ నిధులతో నిర్మించారు.ఆ తర్వాత మిగతా పనులన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి.ఈ నేపథ్యంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి ముదిరాజ్ భవనాన్ని పరిశీలించారు. ముదిరాజ్ భవన్ పూర్తి స్థాయిలో నిర్మాణానికి ఇతర సౌకర్యాలను కూడా కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెలగౌడ్,ఏ.ఈ.రాజ్ కుమార్,మహంకాళి కృష్ణ మామిళ్ళ బాలరాజు ఈగ బాలయ్య,ఈగ లక్ష్మణ్ రాపాక వెంకటేష్,ఈగ అంజయ్య,ఈగ శ్రీనివాస్ మహంకాళి రాజు,సల్లా ప్రభాకర్ రెడ్డి,తలారి జహంగీర్,కావలి రాము తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా-రక్తదానం మిన్న..





**రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలువండి:**
**మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్**

**ఉప్పల్,ఆగస్టు24 (సూర్యరేఖ)** ఉప్పల్ ఓం శాంతి ఓం వారి ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ లోని అపురూప హైట్స్ లో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రాజయోగిని దీదీ ప్రకాశమని జి18వ ఆరోహణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.రక్తదానం అన్నిటికంటే శ్రేష్టమైన దానమని,రక్త దానంతో ఒక వ్యక్తి జీవితాన్ని కాదు ఒక కుటుంబాన్ని ఆదుకున్న వాళ్ళమయితామని అన్నారు.రక్తదాన కార్యక్రమానికి విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కూడా ఓంశాంతిఓం వారు సంకల్పించిన లక్ష యూనిట్ల బ్లడ్ సేకరణ కార్యక్రమంలో తన కూడా భాగస్వామి అవుతానని బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.అనంతరం కార్పోరేటర్ గీతా ప్రవీణ్ బ్లడ్ డొనేట్ చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అపురూప హైట్స్ అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యవర్గం ఓంశాంతి ఓం టీం మెంబెర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయక మండపాల దగ్గర క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాలి..

**టిపిసిసి ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి పాక రవిప్రసాద్**



**కామారెడ్డి,ఆగస్టు24(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 31వ వార్డులో ఎక్కడ చెత్త అక్కడే ఉండి డ్రైనేజీలు పొంగిపొందుతున్నాయి.ఈ ఈనెల 27వ తేదీన వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల వద్ద క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాలని టిపిసిసి ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి పాక రవిప్రసాద్ మున్సిపల్ కమిషనర్ను కోరారు.శనిటరీ ఇన్స్పెక్టర్ స్పెషలాఫీసర్ యుద్ధ ప్రాతిపాదికన క్లీన్ అండ్ గ్రీన్ చేయించాలని వారు మున్సిపల్ కమిషనర్ ని కోరారు.వినాయక చవితి మరియు మీల్ ఉద్దీన్ బి పండుగలు ఉన్నాయి.కాబట్టి దీనిపై తగిన చర్యలు తీసుకొని పండగల పూట ఎవరికి అసౌకర్యం కలవకుండా చూడాలని విద్యుత్ శాఖ వారికి చెట్లు కొమ్మలు అడ్డుగా ఉన్నచోట వాటిని తొలగించాలని విద్యుత్ శాఖను కోరారు.31వ వార్డులో దోమల మందు పిచికారి చేయించాలని పాక రవిప్రసాద్ కోరారు. వినాయక చవితి సందర్భంగా మండపాల వద్ద అన్నదానం చేసేవారు ఒకరోజు ముందు చెప్తే అన్నదానం చేసే రోజు మున్సిపల్ ట్రాలీని పంపిస్తానని ఆయన 31వ వార్డు ప్రజలకు తెలియజేశారు.

## రక్తదాన శిబిరం విజయవంతం..



**కామారెడ్డి,ఆగస్టు24(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వర్ణయుగ శ్రీపరంజ్యోతి కల్కి భగవతి భగవాన్ ఆలయంలో ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),కామారెడ్డి రక్తదాతల సమూహం,రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు,ఎర్రం చంద్రశేఖర్,లు మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.18 సంవత్సరాల నుండి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని,రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరక ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకూ 4 వేలకు పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని వెల్లడించారు.ఈ రక్తదాన శిబిరంలో సాయిమిత్ర సిండికేట్ సభ్యులకు,రక్తదాతలందరికీ ప్రశంస పత్రాలను అందజేసి సన్మానించడం నిర్వహించడం జరిగింది.ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని అన్నారు.రక్తదాతలు ప్రాణదాతలే అని,రక్తదాతల సేవలు వెలకట్ట లేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ వేదప్రకాష్,గంప ప్రసాద్, పర్శ వెంకటరమణ,లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నూతన సీఐని కలిసిన బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు




**బెల్లంపల్లి,ఆగస్టు24 (సూర్యరేఖ)** బెల్లంపల్లి టౌన్‌లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీఐ శ్రీనివాస్ రావుని స్థానిక బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.చర్చలో పాల్గొన్న సీఐ పట్టణంలో శాంతి భద్రతల కోసం అందరి సహకారం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారు.రాబోయే వినాయక చవిత,మీలాద్ ఉన్ నబి పండుగలు శాంతియుతంగా,సౌభ్రాతృత్వ వాతావరణంలో జరగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బీఆర్ఎస్ మైనారిటీ టౌన్ అధ్యక్షుడు అలీ భాయ్, టౌన్ జనరల్ సెక్రటరీ కాలిమ్,సీనియర్ నాయకులు కాలిల్ పాషాసర్వర్,గురజాల మాజీ కోఆప్షన్ మెంబర్ చంద్,నాయకులు అస్లాం యువ నాయకులు సజ్జుఆశ్రఫ్,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 25 ఆగస్టు 2025

# రామంతపూర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో కరెంట్ షాక్ తగిలి చనిపోయిన కుటుంబాలను పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు






**ఉప్పల్,ఆగస్టు24 (సూర్యరేఖ)** రామంతపూర్ లో ఇటీవల శ్రీకృష్ణ జన్మాష్టమి ఊరేగింపు వేడుకలలో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన కుటుంబాలను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,లు పరామర్శించారు.శ్రీకాంత్ రెడ్డి సురేష్ యాదవ్ రుద్ర వికాస్,రాజేందర్ రెడ్డి,కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారిని పరామర్శించి వారికి పూర్తి అండదండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మొద్దు నిద్ర వీడి వారిని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బండారు వెంకటరావు,రేవు నరసింహ కురుమ,కాపర్తి మోహన్ కృష్ణ,గడ్డం సాయికిరణ్ సర్వ సత్తయ్య యాదవ్, బోసాని బాబుయాదవ్ వేముల వెంకటరెడ్డి,పడిగం నాగేష్,ఎల్లా చారి చింత కింది ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ రాజకీయ ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



**కామారెడ్డి,ఆగస్టు24(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ 45 సంవత్సరాల రాజకీయ జీవన ప్రస్థానం పుస్తక ఆవిష్కరణ గాంధీభవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు క్యాబినెట్ మంత్రులు పాల్గొన్నారు.ఎన్నో ఒడి దుడుకుల మధ్య మొదలైన రాజకీయ ప్రస్థానం ఒకే పార్టీలో 45 సంవత్సరాలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు మంత్రిగా ఎమ్మెల్సీ శాసన మండలి ప్రతిపక్ష నేతగా, ప్రభుత్వ సలహాదారుగా నేటి వరకు ఆయన ప్రయాణం తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ మార్గదర్శక నిలిచిన నేత జీవితాన్ని ఆయన దురాదృష్టిని ఆవిష్కరించే ఒక ప్రత్యేక పుస్తకం వెలుగులోకి తెచ్చారు.షబ్బీర్ అలీ జీవితం రాజకీయ ప్రయాణం ఆయన విజనరీ,భావనను చక్కగా వివరించేలా ఈ పుస్తకం చదివే ప్రతి పాటకుడికి ఆయన జీవన గమనం స్పష్టంగా అర్థమయ్యేలా స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. బాల్యం నుంచి మంత్రి మండలి ప్రతిపక్ష నాయ కుడిగా,ప్రభుత్వ సలహాదారులు పదవి వరకు పూర్తి కథనం ఆయన తీసుకున్న విధానాలు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేకంగా రైతులకు నోబల్టేజ్ సమస్య తీర్చడం మందలాది సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం సాగునీటి ప్రాజెక్టు కోసం పోరాటం 110 కిలోమీటర్ల నుండి తాగునీరు అందించి.గొంతు నింపడం యువతకు మహిళలకు ఎంతో ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది.

# అంబేద్కర్ కాలనీలో స్వచ్ఛభారత్..





**నిజాంపేట,ఆగస్టు24(సూర్యరేఖ)** గ్రామ అభివృద్ధి కి మేము సైతం అంటూ నిజాంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఆదివారం కాలనీ వాసులు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా కాలనీ వాసులంద రం కలిసి మోరీల ఇరువైపులా ఉన్నటువంటి గడ్డి చెత్తాచెదారాన్ని తొలగించామన్నారు.అలాగే గుంతలుగా ఉన్న రోడ్డుకు మట్టి పోశారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకున్నట్లయితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీవాసులు టంకరి లక్ష్మణ్, ప్రశాంత్,గుడ్ల చంద్రయ్య, బత్తుల బాబు,గడ్డం రాజు, తదితరులు ఉన్నారు.

# బెల్లంపల్లి టౌన్ కాంటా చౌరస్తా అభివృద్ధి పనులకు శంకుస్థాపన..







**బెల్లంపల్లి,ఆగస్టు24(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. పురపాలక సంఘం బెల్లంపల్లి ఆధ్వర్యంలో టియు ఎఫ్ఐడిసి నిధులతో కోటి రూపాయల వ్యయంతో కూడలి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత పట్టణ రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడి, ప్రజలకు సౌలభ్యం కలగనుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,రమేష్, కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## టీడీపీ జెండాను తొలగించిన వారిని కఠినంగా శిక్షించాలి..



**బెల్లంపల్లి,ఆగస్టు24 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణం 27వ వార్డు హనుమాన్ బస్తీలో ఏర్పాటు చేసిన టీడీపీ జెండాను దుండగులు తొలగించడంపై పట్టణ అధ్యక్షుడు మణిరాంసింగ్ మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించే ఈ చర్యను ఏ మాత్రం సహించబోమని ఆయన హెచ్చరించారు.పార్టీ జెండా అంటే సాధారణ ఓ గుడ్డ ముక్క కాదని,అది కార్యకర్తల గౌరవం,పార్టీ ప్రతిష్ట అని స్పష్టం చేశారు.ప్రజల సమక్షంలో ఏర్పాటు చేసిన జెండాను రాత్రివేళల్లో దొంగలలా కూల్చివేయడం వెనుక రాజకీయ కుతంత్రం ఉందని ఆయన ఆరోపించారు.దుండగులను వెంటనే పట్టుకుని కఠిన శిక్షలు విధించాలని పోలీసులకు డిమాండ్ చేశారు.టీడీపీ జెండాను ఎవరు తాకినా, వారిని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిఆటో స్టాండ్స్ కాపాడాలని వినతి..

ఎమ్మెల్యే వినోద్ పట్ల ఆటో యూనియన్ కృతజ్ఞతాభివందనాలు



**బెల్లంపల్లి,ఆగస్టు24(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో మార్కెట్ ప్రక్కన ఏర్పాటుచేసిన ఆటో స్టాండ్స్ను తొలగించకూడదని ఆటో యూనియన్ నాయకులు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే వినోద్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ...ఎల్లప్పుడూ ప్రజల సమస్యలకు అండగా నిలుస్తున్న మన ఎమ్మెల్యే మా సమస్యలకూ వెంటనే స్పందిస్తారని విశ్వాసం ఉంది. డ్రైవర్ల కష్టాలు అర్థం చేసుకుని ఎల్లప్పుడూ ఆదుకుంటున్న నేత మన వినోద్ అని ప్రశంసించారు.ఆటో నిలుపుదలల స్థలాన్ని తొలగించే యత్నం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ,అది అమలులోకి వస్తే వందలాది డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతింటుందని తెలిపారు.ప్రజల కోసం,పేదల కోసం కార్మికుల కోసం అహర్నిశలు కృషి చేసే మన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరిస్తారన్న నమ్మకంతో మేము ఉన్నాం" అని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు.ఎమ్మెల్యే స్పందిస్తూ ఆటో డ్రైవర్ల స్థలంలో ఎవ్వరు జోక్యం చేసుకోకుండా మున్సిపల్ అధికారులతో మాట్లాడతానని ఈ సందర్భంగా వారు మాటిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారికి బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం..





**రామాయంపేట,ఆగస్టు24 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారికి బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాదు నుంచి బాసర వెళ్లే మార్గంలో రామాయంపేట పట్టణంలోని ఆద్య గ్రాండ్ హోటల్ వద్ద అల్పాహారానికి ఆగారు. ఈ సందర్భంగా ఆయనను మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రామాయంపేట బీఆర్ఎస్ నాయకులతో కలిసి కాసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ హస్నుద్దీన్ నాగార్జున నీలరాజు అహ్మద్ రాజు విద్యాకర్ మల్లేష్ ఉమామహేశ్వర్, శ్రీకాంత్ సాగర్,శ్రావణ,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్వ మండల కేంద్రంలో కాంగ్రెస్ కు భారీషాక్..

**పార్టీలో క్రమశిక్షణ లేక పోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా.. మాజీ ఎం పి టి సి నీరజ్ తెలిపారు.**

**నారాయణపేట,ఆగస్టు24(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,నర్వ మండలంలో కాంగ్రెస్ కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.గత కొంత కాలంగా పార్టీ పై అలకచెందిన కొంతమంది,నాయకులు ఆదివారం ఎట్టకేలకు కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా చేశామని తెలిపారు.రాజీనామా చేసిన వారిలో నర్వ మాజీ సర్పంచ్ సంధ్య ఆంజనేయులు,ఉందేకోడ్,జంగంరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ పసుల నీరాజ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉందే కోడ్ సి.లక్ష్మణ్ గౌడ్.యూత్ కాంగ్రెస్ నర్వ మండల ఉపాధ్యక్షులు పాతర్చేడ్ మహేష్ గౌడ్,రాజుపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యు.అంజల్ రెడ్డి, ఎస్.బొజ్జన్న,జి.గుర్లపల్లి వెంకటన్నలు ఉన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ...గత పది సంవత్సరాలు పార్టీకి అనేక సేవలు అందించామని,అధికారంలోకి వచ్చిన తర్వాత, కష్టపడ్డ వారికి సరైన గుర్తింపు లేకపోవడంతో పార్టీలో ఉన్న కార్యకర్తలు నిరాశచెంది ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలో ఉన్న అంతర్గత



సమస్యలపై,పార్టీలో సరైన గౌరవం దక్కడం లేదని పలు మార్లు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి,జిల్లా అధ్యక్షుల దృష్టికి తీసి కెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదని,అందుకు పార్టీ సభ్యత్వానికి ఆదివారం రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.రాజీనా మా లేఖను ఆమోదించాలని జిల్లా అధ్యక్షులు అందుబాటులో లేనియెడల వాట్సాప్.మేల్ ద్వారా లేఖను పంపడం జరిగిందని తెలిపారు.త్వరలో బీజేపీలో చేరేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రాథమిక సమాచారం తెలుస్తుంది.వీరితో పాటు ఇంకొంతమంది పార్టీకి రాజీనామాచేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థలు దగ్గరపడు తున్న వేళా విశేషంలో మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలే యోచనలో ఉన్నారని పలువురు దగ్గర నుండి సమాచారం అందుతుంది.వీరి రాజీనామా పై పార్టీ అధిష్టానం ఎటువంటి నిర్ణయంతీసుకుంటుందో వేచి చూడాలి..

## నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే పర్యటన.



**నారాయణపేట,ఆగస్టు24(సూర్యరేఖ)** నారాయణపేట నియోజకవర్గంలో శాసనసభ్యురాలు చిట్టెం పర్ణికారెడ్డి చేతుల మీదుగా ఉదయం11గంట లకు30 నిమిషములకు మరికల్ మండలం, పసుపుల గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేయనున్నారు.మధ్యాహ్నం12 గంటల 30 నిమిషాలకు నారాయణపేట పట్టణంలో గల గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేయనున్నారు. అందుకు పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు అందరూ పాల్గొని పై తెలిపిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని,నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలు.

## జీవితంపై విరక్తి చెంది మహిళా ఉరివేసుకొని ఆత్మహత్య..



**నిజాంపేట,ఆగస్టు 24 (సూర్యరేఖ)** జీవితంపై విరక్తి చెంది మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఓగుల రాజమణి(51)గత రెండు సంవత్సరాల నుండి ఫీడ్స్ వ్యాధి మరియు మానసిక పరిస్థితి బాగాలేక ఇబ్బంది పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించిన నయం కాకపోవడంతో మనస్థాపంతో జీవితంపైవిరక్తి చెంది ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేరు సమయంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని మరణించినట్లు మృతురాలి కొడుకు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు.

## శుభ్రత ఫుట్బాల్ కప్పుకు తరలివెళ్లిన బాలుర ఫుట్బాల్ టీం

రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు రామాయంపేట బాలుర పాఠశాల ఫుట్బాల్ టీం..
క్రీడా విద్యార్థులకు టీషర్టు పంపిణీ చేసిన ఎజిఎఫ్ సెక్రెటరీ నాగరాజు..
ఎంత కష్టమైనా ఫుట్బాల్ నువ్వు ముందుకు తీసుకు వెళ్తాం..
ఎజిఎఫ్ సెక్రటరీ నాగరాజు


**రామాయంపేట,ఆగస్టు24(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రణాళిక,అభివృద్ధి కోసం రాష్ట్రస్థాయిలో శుభ్రతతో బెనర్జీ ఫుట్బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు ఫుట్బాల్ పోటీలు పాల్గొని అవకాశం రావడంతో రామాయంపేట పట్టణ మండల ఫుట్బాల్ కు యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిక్షణ విద్యార్థులు ఆదివారం సుబ్రతో టోర్నమెంట్ కు తరలివెళ్లారు.హెచ్జిఎఫ్సి సెక్రెటరీ మరియు రామాయంపేట పాఠశాల పిడి నాగరాజు విద్యార్థులకు టీషర్టు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుప్రతో ఫుట్బాల్ ఫుట్బాల్ టోర్నమెంట్ ఎంతో ప్రతిష్టమైనది అన్నారు. విద్యార్థులకు ఈ సర్టిఫికెట్ ఫ్యూచర్ లో ఎంతగానో ఉపకరిస్తుందిని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన టోర్నమెంట్ లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఆయన సూచించారు. క్రమశిక్షణతో క్రీడాకారులు ముందుకెళ్లాలని ఫుట్బాల్ క్రీడా శారీరకంగా మానసికంగా ఎంతో దృఢమైనదన్నారు.ఫుట్బాల్ క్రీడను రామాయంపేటను మెదక్ జిల్లాలో ముందుకు తీసుకువెళ్లడానికి ఎంత ప్రయాసకైనా ఒడి కడతామని ఆయన తెలిపారు.శివజ్యోతి ఫుట్బాల్ అకాడమీ కోడినిటర్ కోచ్ సత్యానారాయణ మాట్లాడుతూ... రామాయంపేట జిల్లాలో 50ఏళ్ల చరిత్ర ఉందని,ఎంతోమంది సీనియర్ క్రీడాకారులు ఉన్నారన్నారు. రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో కూడా క్రీడాకారులు ఈమైదానం నుంచి ఆడడం జరిగిందన్నారు. ముఖ్యంగా రామాయంపేట పాఠశాల పిడి మరియు ఎస్ జి ఎఫ్ సెక్రటరీ నాగరాజు,మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీగా ఫుట్బాల్ క్రీడాకారులకు అన్ని విధాల సహకరిస్తుండన్నారు. హైదరాబాదు శుభ్రత ఫుట్బాల్ కి వెళ్లే విద్యార్థులకు ఆదివారం 40 టీషర్టు పంపించడం,వారికి కావాల్సిన బస్సు సౌకర్యాన్ని అందజేసి పంపడం జరిగింది. ఎంత శ్రమకైనా ఆయన ముందుకొచ్చిఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ చంద్రశేఖర్,బాలుర పాఠశాల ఫుట్బాల్ టీంకోచ్ కుమ్మరి స్వామి,తదితరులు పాల్గొన్నారు.




# బీసీ రిజర్వేషన్ కల్పించాలి

**ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన బీసీ నాయకులు**

**బెల్లంపల్లి,ఆగస్టు24 (సూర్యరేఖ)** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు ముమ్మరమవుతున్నాయి.బీసీ కమ్యూనిటీ ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేయాలని రాష్ట్రాధికారాన్ని అందించమని పద్మాలి సంఘం నాయకుడు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలకు సరైన రిజర్వేషన్ లభించకపోవడంతో ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. సమాజానికి న్యాయం జరగాలంటే,చట్టసభలో,ప్రజాప్రతినిధి వ్యవస్థలో బీసీలకు తగిన స్థానం కల్పించాలి" అని అన్నారు.అలాగే,మున్సిపాలిటీ చైర్మన్ పదవిని బీసీ రిజర్వేషన్ కేటగిరీలో ఇవ్వాలని కోరారు.చైర్మన్



పదవి ప్రజల ప్రత్యక్ష ఎన్నికల్లో ఎస్సెన్షియల్‌గా బీసీలకు కేటాయించి,వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ముగింపులో,బీసీల సామాజిక,రాజకీయ హక్కుల కోసం సమాజం మొత్తం ఐక్యంగా కదలిక చేయాలని, రిజర్వేషన్ అమలు ద్వారా న్యాయం సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు.

## బెల్లంపల్లిలో కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించాలి..



**బెల్లంపల్లి,ఆగస్టు24(సూర్యరేఖ)**బెల్లంపల్లిలో విశ్రాంతి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను కలిసిన వారు తమ సమస్యను వివరించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే,కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించేలా కలెక్టర్ కుమార్ దీపక్‌ను సిఫార్సు చేశారు.బెల్లంపల్లి బ్రహ్మంగారి గుడి పునరుద్ధరణ కోసం ఇప్పటికే రూ. 40 లక్షలు దేవాదాయశాఖ నుండి మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## భరిత క్రికెట్ పోరులో మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ జట్టు విజయం..



**బెల్లంపల్లి,ఆగస్టు24 (సూర్యరేఖ)** మ్యాచ్‌లో ముందుగా టాస్ గెలిచిన మంచిర్యాల బార్ అసోసియేషన్ బ్యాటింగ్ ఎంచుకుని 15 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేసింది.అనంతరం లక్ష్యం చేదనలో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ జట్టు 15 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 100 పరుగులకే పరిమితమైంది.చివరి బంతి వరకు ఉత్కంఠ రేపిన ఈ పోరులో అన్ని విభాగాల్లో సమర్ధవంతమైన ప్రదర్శన కనబరిచిన మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ జట్టు 2 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసుకుంది.

## మనిషి జీవన మనుగడకు మొక్కలు ఎంతో ఉపయోగపడతాయి..

**సఫైర్ అపార్ట్మెంట్ అధ్యక్షురాలు చైత్రిక రెడ్డి**




**శంకర్ పల్లి,ఆగస్టు 24(సూర్యరేఖ)** శంకర్ పల్లి మండల పరిధి మోకిల గ్రామంలో సఫైర్ అపార్ట్మెంట్లో పర్యావరణ పరిరక్షణ,జీవన పరిణామం కోసం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి సఫైర్ అపార్ట్మెంట్ అధ్యక్షురాలు చైత్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాల్సిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మనిషి జీవన పరిణామంలో ఆక్సిజన్ ఒక ఆయుధమని అన్నారు.అదేవిధంగా విపరీతమైన పొల్యూషన్ వలన మనిషి జీవన పరిణమం తగ్గుతుందని తెలిపారు.స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవడం వలన మనిషి యొక్క ఆయుష్ పెరుగుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి,అర్జున్ రెడ్డి,సేతు,సాయన్న,అజిత్,చైత్య తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక..



**చేగుంట,ఆగస్టు24 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గం చేగుంట శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ పర్యవేక్షకులు బి.మల్లేష్ గౌడ్,జిల్లా యువజన క్రీడల శాఖ బాధ్యులు జి.రాజు, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ ఏ.కృష్ణ,ల పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గత 8 సంవత్సరాల నుండి జిల్లా వాలీబాల్ క్రీడాకారులకు సేవలందించిన సౌమ్యుడు సంఘ సేవకర్త మూడవసారి అధ్యక్షునిగా అయిత పరంజ్యోతి, ఉపాధ్యక్షులు శృతిగీత,జనరల్ సెక్రెటరీ కమ్మరి రవీందర్,కోశాధికారి జిన్నారం మైపాల్ రెడ్డి,సహాయ కార్యదర్శులు ఏ.మహేందర్ గౌడ్,అల్లి నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జి రాజేందర్,ఏ.ప్రవీణ్ యాదవ్,ఎండి ఇర్ఫాన్, డాక్టర్ నరసింహారెడ్డి,డాక్టర్ పెంటాగౌడ్,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.


# అన్నపూర్ణ దేవాలయంలో ఘనంగా 33వ భజన మహోత్సవ పోటీలు..





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు24 (సూర్యరేఖ)** భజన భారతి మరియు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్వాన్‌లోని అన్నపూర్ణ దేవాలయంలో జరిగిన 33వ భజన మహోత్సవం పోటీలను విజయవంతంగా ముగిసాయి.కార్వాన్ కేంద్రంలో మొత్తం 21జట్లు పాల్గొన్నాయని తెలంగాణ రాష్ట్ర భజన భారతి కార్యదర్శి జొన్నకుంటి మధుసూధన్ పేర్కొన్నారు.కార్వాన్ అన్నపూర్ణ దేవాలయంలో జరిగిన 33వ భజన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా బండారి వెంకటేష్ హాజరై భజన పోటీలలో పాల్గొన్న పురుషులు, స్త్రీలు, బాలురు బాలికల 4 వేర్వేరు విభాగాలలో 1,2,3వ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు, అందజేశారు.అన్నపూర్ణ భక్త సమాజం ప్రతినిధులు పోటీల్లో పాల్గొన్న అన్ని జట్లకు సర్టిఫికెట్ మరియు జ్ఞాపికలు అందజేశారు. ఫైనల్ పోటీలు దిల్ సుఖ్ నగర్ లోని జి.పుల్లారెడ్డి స్కూల్ లో ఈ నెల 31న ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతోందని తెలంగాణ రాష్ట్ర భజన భారతి కార్యదర్శి జొన్నకుంటి మధుసూధన్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు

# సనాతన ధర్మంలో కుల,జాతి భేదాలకు తావులేదు







**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు24(సూర్యరేఖ)** తెలంగాణ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సామాజిక సమరసత అభియాన్ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం భాగ్యనగరం యందలి జియాగూడ ప్రాంతంలోని శ్రీసమర్థ కామధేను గోశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు పూజ్యశ్రీ శంకర్ స్వామీజీ శ్రీసమర్థ కామధేను గోశాల నిర్వాహకులు పూజ్యశ్రీ ప్రభుదత్ మహరాజ్ మార్గదర్శకులుగా వ్యవహరించగా ముఖ్యఅతిథిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ భోజనపల్లి నరసింహమూర్తి,ముఖ్యవక్తగా సామాజిక సమరసత అఖిల భారత ప్రముఖ్ విశ్వహిందూ పరిషత్ అఖిల భారతీయ కార్యదర్శి మాన్య శ్రీదేవ రావత్ పాల్గొని ప్రసంగించారు. సనాతన ధర్మంలో కుల జాతి భేదాలకు తావులేదని అన్నారు. ఆహ్వానితులు సామాజిక సమరసత ప్రాంత సహప్రముఖ్ కమల్ వీరేష్ సామాజిక సమరసత ప్రాంత ప్రముఖ్ ధనంజయ్ తెలంగాణ విశ్వ హిందూ పరిషత్ ప్రాంత కార్యదర్శి వరాయితం లక్ష్మీనారాయణ,మధిర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సీఐ వెంకటరాజాగౌడ్



**రామాయంపేట,ఆగస్టు24(సూర్యరేఖ)** మత్తు పదార్థాల వాడకం సమాజానికి ప్రమాదకరమని యువత భవిష్యత్తుకు ముప్పని రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాజాగౌడ్ హెచ్చరించారు.ఆదివారం రామాయంపేటలో మీడియాతో ఆయన మాట్లాడుతూ... గంజాయి డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ప్రమాదాలను,వాటి ప్రభావాన్ని సమగ్రంగా వివరించారు.“నేటి యువతలో కొందరు ఆసక్తి కోసమో,సరదాగా అనుకోవడమో మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. కానీ ఒకసారి బానిస అయితే శారీరకంగా మానసికంగా క్షీణించి కుటుంబానికి సమాజానికి భారమవుతారు. గంజాయి,డ్రగ్స్ వాడకం వల్ల మనసు అస్తవ్యస్తం అవుతుంది. చదువు,ఉద్యోగం భవిష్యత్తు అన్నీ కూలిపోతాయి. చివరకు నేరాల దారి పడే పరిస్థితులు వస్తాయి”అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.మత్తు పదార్థాల రవాణా విక్రయం వినియోగం చట్టపరంగా నేరమని అలాంటి వారిని క్షమించబోమని సీఐ స్పష్టం చేశారు. “గంజాయి,డ్రగ్స్ అక్రమరవాణా చేసినా వాటిని వాడినా కఠిన చర్యలు తప్పవు..ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.యువత భవిష్యత్తు పాడుచేసే వారిని సమాజం సహించకూడదు” అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై కన్నేయాలని ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. విద్యాసంస్థలు కూడా ఈ విషయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.“మత్తు పదార్థాలు తాత్కాలిక ఉల్లాసం ఇస్తాయి. కానీ వాటి ప్రభావం జీవితాంతం నష్టాన్ని మిగులుస్తుంది.కాబట్టి ప్రతి యువకుడు ఈ విషాన్ని దూరం పెట్టి క్రీడలు,చదువు,మంచి అలవాట్లతో ముందుకు సాగాలి”అని సీఐ వెంకటరాజా గౌడ్ పిలుపునిచ్చారు.

## భార్యపై మారణాయుధంతో దాడి చేసిన భర్త

**తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి బాధితురాలు**

**హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన స్థానికులు**

**సంఘటన స్థలానికి చేరుకునీ విచారణ నిర్వహించిన ఎస్సై లక్ష్మీ భార్గవి**



కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై ఆగ్రహానికి గురైన భర్త మారణాయుధంతో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని మాటూరు గ్రామం బీసీ కాలనీలో జరిగింది. శనివారం అర్ధరాత్రి జరిగినట్లుగా తెలుస్తున్న ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిల్లసూర్యనారాయణ ప్రైవేట్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవన సాగిస్తున్నారు. అరకొర ఆర్థిక సమస్యలు కుటుంబ భారంతో భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్థలు నేపథ్యంలో శనివారం డ్రైవర్ విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన భర్త సూర్యనారాయణ(32) భార్య సాయి నాగలక్ష్మి(26) తో చిన్న సమస్యపై ఘర్షణపడ్డారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన సూర్యనారాయణ అందుబాటులో ఉన్న మారణాయుదంగా ఉన్నట్లుగా గుర్తించిన వస్తువుతో భార్యపై దాడికి దిగినట్లు, ఈ దాడిలో నాగలక్ష్మి మెడపై బలమైన ఘాట్లు పడి రక్తస్రావం కావడంతో బాధితురాలు కేకలు వేసుకుంటూ ఇంట్లో నుండి రోడ్డుపైకి వచ్చి కింద పడిపోవడంతో బయటికి వచ్చిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాగలక్ష్మి మెడపై బలమైన గాయం తో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. స్థానికులతో ఆదివారం ఉదయం మరోసారి పరిశీలన సందర్భంగా విచారణ నిర్వహించిన ఆమె నిందితునిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూర్యనారాయణ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉండగా ప్రస్తుతం నాగలక్ష్మి గర్భవతిగా ఉన్నట్లు సమాచారం. బాధితురాలు అమాయకురాలు గా అణుకువగా ఉంటుందని, సూర్యనారాయణ ఆమెపై గతంలో కూడా దాడి చేసి కొట్టినట్లు నమోదైన కేసు పోలీస్ రికార్డుల్లో ఉన్నట్లు ఈ సంఘటన అనంతరం గ్రామంలో పలు విధాలుగా చర్చించుకోవడం గమనార్హం.

## అమ్మాయి కోసం గొడవ..!

## కత్తులు, కొడవళ్ళతో యువకులు హల్చల్..



మహహబూబాబాద్ పట్టణంలో యువకులు కత్తులు, కొడవళ్ళతో హల్చల్ చేశారు. అమ్మాయి కోసం ఇద్దరు యువకుల మధ్య మొదలైన గొడవ కత్తులు, కొడవళ్ళతో దాడికి దిగేవరకు వెళ్ళింది. ఆదివారం ( ఆగస్టు 24 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని బయ్యారం మండలానికి చెందిన ఒక వర్గం యువకులు మహబూబాబాద్ పట్టణానికి చెందిన మరో వర్గం యువకులపై కత్తులతో దాడికి పాల్పడ్డారు.ప్రియురాలి కోసం ఇద్దరు యువకుల మధ్య మొదలైన గొడవ కత్తులతో దాడికి దిగే స్థాయికి వెళ్ళింది. ఇరువర్గాల యువకులు ఒకరిపై ఒకరు కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్థానికులు అడ్డుకోవడంతో ఒక వర్గం యువకులు కారులోనే కత్తులు వదిలేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు స్థానికులు. స్థానికుల సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. పరారీలో ఉన్న బ్యాచ్ కోసం గాలిస్తున్నారు పోలీసులు. యువకుల మధ్య ఘర్షణకు కారణమైన అమ్మాయి ఎవరు?, గొడవకు గల కారణాలేంటి వంటి వివరాలపై ఆరా తీస్తున్నారు పోలీసులు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి

**పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాల్ రెడ్డి**

**ఘట్‌కేసర్ :** బ్రహ్మకుమారి సోషల్ సర్వీసింగ్ యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే విశ్వ సౌభ్రాతృత్వ దినోత్సవం సెకండ్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ దాది ప్రకాష్ మని స్మృతి ద్వితీయ సంవత్సరం సందర్భంగా పోచారం మున్సిపాలిటీ టౌన్షిప్ బ్లాక్ ఏ, బి 10 ఫ్లాట్ లో నిర్వహించారు, లైన్స్ క్లబ్ మరియు ఆదిత్య హాస్పిటల్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో ఈ క్యాంపు నిర్వహించారు, ఈ సందర్భంగా మెట్టు బాల్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసి మనిషి ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లు అవుతారని, ఈ క్యాంపు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఏడు గంటలకు నిర్వహించబడుతుందన్నారు, ఇప్పటివరకు దాదాపు వంద మంది పైగా రక్తదానంలో పాల్గొంటారని అనుకుంటున్నామన్నారు, రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చని, ఒక వ్యక్తి రక్తాన్ని ఎన్నిసార్లు అయినా దానం చేయొచ్చన్నారు, మీ దాతృత్వం మరొకరి జీవితంలో సరికొత్త ఆశను చిగురింపజేస్తుంది. సాటి మనిషి ప్రాణాలు కాపాడటంలో రక్తదానానికి మించిన దానం లేదు. రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అన్నారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డాక్టర్లు డాక్టర్ కమల డాక్టర్ విజయకుమార్ వారి బృందం మరియు ఆదిత్య హాస్పిటల్ బ్లడ్ సెంటర్ మెట్టు బాల్ రెడ్డి దంపతులు ఈ శిబిరంలో పాల్గొన్నా రు, అనంతరం నూతనంగా పదవి భాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ ను కలిసి శాలువాతో సన్మానించారు,

## ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేసిన మిరియాల ప్రీతం

**టిపిసిసి జనరల్ సెక్రటరీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో నిర్వహణ**



**శేరిలింగంపల్లి :** వినాయక చవితి పర్వదినాన పురస్కరించుకుని మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ ప్రశంసనీయం అని జగదీశ్వర్ గౌడ్ అన్నారు.మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సుమారు 3 వేల మట్టి వినాయకులు ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం టిపిసిసి జనరల్ సెక్రటరీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,రంగారెడ్డి డిసిసి వైస్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్, గిరి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... మిరియాల ప్రీతం తమ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులు పంపిణీ కార్యక్రమం చాలా అద్భుతంగా నిర్వహిస్తారు.మట్టి వినాయకులు పూజించడం ద్వారా పర్యవరానికి ఎంతో మేలు చేసిన వాళ్ళు అవుతామని భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండడానికి కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే బాధ్యత మనందరికీ ఉందని ఆయన పేర్కొన్నారు

# జీవితంలో సక్సెస్ సాధించాలనే తపన మీకూ ఉందా?

జీవితంలో

విజయం సాధించాలని అందరూ కోరుకుంటారు. కానీ కొందరికే ఇది సాధ్యమవుతుంది. విజయం అంత తేలికగా ఎవరికీ దక్కదు. ఇందుకోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం, సానుకూల దృక్పథం కలిగి ఉండటం, స్వీయక్రమశిక్షణ, కృషిని పెంపొందించుకోవడం చాలా ముఖ్యం.అదేవిధంగా విజయం కోసం పరితపించేవాళ్లు ప్రతి ఉదయం కొన్ని అలవాట్లను అనుసరించాలి. ఎందుకంటే ఉదయం అలవాట్లు మొత్తం రోజును ప్రభావితం చేస్తాయి. ఉదయం సరైన మార్గంలో ప్రారంభిస్తే మన శక్తిసామర్థ్యాలు, మానసిక స్థితి మెరుగుపడుతాయి. మీరూ జీవితంలో విజయం సాధించాలనుకుంటున్నారా? అయితే మీరూ ఈ అలవాట్లను కొనసాగించండి..

విజయవంతమైన వ్యక్తులు ఎల్లప్పుడూ ఉదయాన్నే నిద్రలేస్తారు. ఇలాంటి వారు సాధారణంగా ఉదయం 4:30 నుంచి 6:00 గంటల మధ్య నిద్రలేచి తమ రోజును ప్రారంభిస్తారు. ఇలా ఉదయాన్నే నిద్రలేవడం వల్ల రోజంతా అప్రమత్తంగా ఉంటారు. జడత్వం అనేదే వీరిలో ఉండదు. విజయవంతమైన వ్యక్తులు తమ ఉదయాలను ప్రశాంతంగా గడుపుతారు. వీరు ప్రతి ఉదయం ధ్యానం, శ్వాస వ్యాయామాలను అభ్యసిస్తారు. తద్వారా వారి మనస్సును కేంద్రీకరించి సానుకూలంగా మార్చుకుంటారు. ఈ అలవాటు వారి మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. రోజంతా దృష్టి కేంద్రీకరించడంలో సహాయపడుతుంది. విజయవంతమైన వ్యక్తులు ఎల్లప్పుడూ చాలా చురుకుగా ఉంటారు. ఎందుకంటే వీరు ఉదయాన్నే నిద్రలేచి యోగా, తేలికపాటి వ్యాయామం వంటి శారీరక శ్రమ చేస్తుంటారు. తద్వారా శరీరాన్ని తాజాగా ఉంచుకోవచ్చు. ఇది రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. విజయవంతమైన వ్యక్తులు ఆరోగ్యకరమైన ఆహారం




మాత్రమే తింటారు. వారు ఉదయం పండ్లు, పెరుగు, ఓట్స్, గింజలు వంటి ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తింటారు. ఇది సరైన పోషకాహారాన్ని అందిస్తుంది. రోజంతా మరింత సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుంది. విజయవంతమైన వ్యక్తులు ఎల్లప్పుడూ ఉదయం పూట తమ రోజంతా లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. వారు ముందుగా ఏ పనులు చేయాలో, మరింత ఉన్నతంగా ఎదగడానికి ఏ ప్రణాళికలు వేయాలో లక్ష్యాలను నిర్దేశిస్తారు. మీరు కూడా అదే విధంగా లక్ష్యాలను నిర్దేశించుకోవడం ద్వారా దశలవారీగా విజయ శిఖరాలను అధిరోహించవచ్చు. సానుకూల ఆలోచనలు విజయానికి మార్గం సుగమం చేస్తాయి. విజయవంతమైన వ్యక్తులు ప్రతి ఉదయం తమను తాము ప్రేరేపించుకుంటూ, సానుకూలంగా ఆలోచిస్తూ గడుపుతారు. ఇది వారిని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. మీరు కూడా మీ రోజును ఇలా సానుకూలంగా ప్రారంభించవచ్చు. సక్సెస్‌ఫుల్ వ్యక్తులు తమ సమయంలో ఒక్క సెకను కూడా వృధా చేయరు. వీరు తమ సమయాన్ని చక్కగా నిర్వహిస్తారు. సమయం వృధా కాకుండా ఉండటానికి రోజులో ముందుగా ఏ పనులు చేయాలో వారు ముందుగానే నిర్ణయించుకుంటారు. మీరు కూడా ఇదే విధంగా సమయ నిర్వహణ పాఠాన్ని

# ఈ ఒక్క చిట్కాతో నిగారించే చర్మం మీ సొంతం!



మీరు ఏమి చేసినా, మన చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఈ మార్పులు ఖచ్చితంగా మన చర్మంపై ప్రభావాన్ని చూపుతాయి. ప్రజెంట్ డేస్‌లో చాలా మంది ఎదుర్కొనే సాధారణ సమస్య నిస్తేజమైన చర్మం. దీని నుంచి బయటపడి మంచి నిగారించే చర్మాన్ని పొందాలని చాలా మంది అనుకుంటారు. అందుకోసం ఏవేవో ప్రయత్నాలు చేసి విఫలం అయి ఉంటారు. కానీ మన ఇంటి పరిసరాల్లో లభించే సహజమైన పుదీనా, నిమ్మరసంతో మన చర్మాన్ని మెరిసేలా చేసుకోవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ రెండింటిని కలిపి రసం తయారు చేసుకుని త్రాగడం వల్ల. కొద్ది రోజుల్లోనే మన చర్మం నిగారింపుగా మారుతుందని చెబుతున్నాయి. పుదీనా, నిమ్మరసం మీ చర్మ ఆరోగ్యాన్ని పెంచడానికి సహాయపడుతాయి. చర్య సమస్యలకే కాదు.. వేసవి వేడి నుండి ఉపశమనం పొందడానికి కూడా ఈ రసం గొప్ప మార్గం. వీటిలో ఉండే పోషకాలు మీరు కోరుకునే మెరిసే చర్మాన్ని అందించడంలో సహాయపడతాయి. మొటిమలు ఉన్నవారికి పుదీనా చాలా మంచిది. పుదీనా ఆకులు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను, సాలిసిలిక్ ఆమ్లాన్ని కూడా కలిగి ఉంటాయి. కాబట్టి మీ ఆహారంలో పుదీనాను చేర్చుకోవడం ద్వారా, మీ చర్మం బిగుతగా మారడంతో పాలు సహజమైన మెరుపును పొందుతుంది. పుదీనా రసం తాగడమే కాకుండా, మీరు పుదీనాను నేరుగా మీ చర్మానికి మాస్క్ రూపంలో కూడా అప్లై చేయవచ్చు. నిమ్మకాయలో మనకు విటమిన్ సి పుష్కలంగా దొరుకుతుంది. ఇది మీ చర్మ ఆరోగ్యానికి అత్యంత అవసరమైన విటమిన్లలో ఒకటి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (%చీ×ఎ%) ప్రకారం, నిమ్మకాయలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటిలో సిట్రిక్ యాసిడ్ కూడా ఉంటుంది. ఇది చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది. బ్లాక్ హెడ్స్, మొటిమల వంటి చర్మ సమస్యలను వదిలించుకోవడానికి నిమ్మరసం చాలా మంచిది. పుదీనా, నిమ్మరసం రసాన్ని మీరు ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు. మీరు ఇంట్లో తయారు చేసుకోగల సులభమైన జ్యూస్‌లలో ఇది కూడా ఒకటి. దీన్ని తయారు చేయడానికి, ముందుగా మీరు పుదీనా ఆకులు, ఉప్పు, నిమ్మరసం, తేనె, సోంపు గింజలను బ్లెండర్‌లో కొద్దిగా నీటితో రుబ్బుకోవాలి. తరువాత ఐస్ క్యూబ్స్, దోసకాయ ముక్కలు, తులసి ఆకులు ఒక గ్లాసులో వేసుకోవాలి. తయారుచేసిన మిశ్రమాన్ని గ్లాసులో పోసి బాగా కలపండి. ఇప్పుడు మీరు ఈ రుచికరమైన రసాన్ని తాగవచ్చు. ఇలా చేయడం ద్వారా కొన్ని రోజుల్లోనే మీ చర్మం నిగారింపుగా మారుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# బ్యూటీ పార్లర్లకు వెళ్లే మహిళలు జాగ్రత్త..!



ప్రస్తుత రోజుల్లో చాలా మంది అందంగా కనిపించేందుకు ఆరాటపడుతున్నారు. అందంకోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది తమ జుట్టు, ముఖ సౌందర్యం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సెలూన్, బ్యూటీ పార్లర్లకు వెళతారు. అలా తరచూగా బ్యూటీ పార్లర్లలో షాంపూ చేయించుకునే వారికి ఇదోక హెచ్చరిక..ఇప్పుడు 'బ్యూటీ పార్లర్ స్ట్రోక్ సిండ్రోమ్' అనే కొత్త సమస్య ప్రజల్ని భయపెడుతోంది. ఇది మీ మెడ, వీపుపై ఒత్తిడి వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్య. చాలా సెలూన్లలో షేవింగ్ చేసిన తర్వాత, లేదంటే హెయిర్ కలర్ వేయించున్న తరువాత అక్కడే హెయిర్ వాష్ చేయించుకుంటారు. ఇందులో వాషింగ్ కోసం ఉపయోగించే బ్యాక్ వాష్ బేసిన్లపై వాలతాము. ఇది మన మెడలను ఇబ్బందికరమైన కోణంలో కుదిస్తుంది. ఇది మెడ నొప్పి, గాయం, చాలా అరుదైన సందర్భాల్లో ప్రాణాంతక స్ట్రోక్‌లకు దారితీస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. బ్యూటీ పార్లర్ స్ట్రోక్ సిండ్రోమ్‌ను మొదట 1993లో అమెరికన్ న్యూరాలజిస్ట్ మైఖేల్ విన్ట్రాబ్ గుర్తించారు. ఈ సమస్యతో బాధపడే ముందు బ్యూటీ పార్లర్‌లో జుట్టును షాంపూతో శుభ్రం చేసుకున్న రోగులకు తీవ్రమైన స్ట్రోక్‌కు సంబంధించిన లక్షణాలు కనిపిస్తాయని ఆయన కనుగొన్నారు. స్ట్రోక్ అంటే మెదడుకు రక్త ప్రసరణలో అకస్మాత్తుగా అంతరాయం ఏర్పడటం వల్ల కలిగే మెదడు దాడి. ఇది సాధారణంగా రక్తం గడ్డకట్టడం వల్ల వస్తుంది. ఈ సందర్భంలో, ఆక్సిజన్, గ్లూకోజ్, పోషకాలు లేకపోవడం వల్ల మెదడు కణాలు దెబ్బతింటాయి. బ్యూటీ పార్లర్ స్ట్రోక్ సిండ్రోమ్‌కు ప్రాథమిక కారణం కస్టమర్ తలకు షాంపూతో శుభ్రం చేస్తున్నప్పుడు వాష్‌బేసిన్ అంచున అధిక ఒత్తిడి అని పరిశోధనలు సూచిస్తున్నాయి. బ్యూటీ పార్లర్ స్ట్రోక్ సిండ్రోమ్ నివారించడానికి ఏం చేయాలి.? : బ్యూటీ పార్లర్ స్ట్రోక్ సిండ్రోమ్‌ను నివారించడానికి, బ్యాక్‌వాష్ సింక్‌ను ఉపయోగిస్తున్నప్పుడు మీకు నొప్పి, అసౌకర్యం ఎదురైతే, వెంటనే లేచి మీ మెడకు విశ్రాంతి ఇవ్వండి. లేకపోతే, కొంత వ్యాయామం కోసం మీ మెడను కుడి, ఎడమ వైపుకు తిప్పడానికి ప్రయత్నించండి. మీరు మీ జుట్టును కడుక్కోవాల్సిన అవసరం ఉంటే, ఒత్తిడిని తగ్గించడానికి మీ మెడ కింద ఒక టవల్ పెట్టుకోండి. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది.

# గర్భిణీలలో కాల్షియం లోపిస్తే.. ఆ సమస్యలను ఆహ్వానించినట్టే..



ప్రతీ మహిళ జీవితంలో గర్భం దాల్చడం అనేది ఒక కీలక ఘట్టం. మరో జీవికి జన్మనిస్తున్నాన్న సంతోషం ఓవైపు, ఏదో తెలియని భయం మరోవైపు. మహిళల్లో మానసిక ఇబ్బందులకు దారి తీస్తుంటాయి. అందుకు గర్భిణీలుగా ఉన్న సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని చెబుతుంటారు. ముఖ్యంగా తీసుకునే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. తల్లితో పోటు కడుపులో బిడ్డకు కూడా అవసరమైన పోషకాలు అందేలా ఫుడ్ తీసుకోవాలని సూచిస్తుంటారు. గర్భం దాల్చిన సమయంలో మహిళల శరీరంలో విటమిన్స్ లోపం అస్సలు ఉండకూడదు. ముఖ్యంగా క్యాల్షియం లోపం ఉన్నట్లయితే ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని నిపుణులు చెబుతున్నారు. గర్భధారణ సమయంలో కాల్షియం శరీరంలో కీలక పాత్ర పోషిస్తుందని అంటున్నారు. కాల్షియం ఎముకలు, దంతాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గర్భధారణ సమయంలో శిశువు ఎముకలు, దంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. ఇందుకు కాల్షియం ఎంతో అవసరం. శిశువుకు కాల్షియం తల్లి శరీరం నుంచి లభిస్తుంది. తల్లి శరీరంలో కాల్షియం లోపం ఉంటే పుట్టబోయే బిడ్డపై ప్రభావం పడుతుంది. అంతేకాకుండా గర్భిణీలోనూ ఎముకలు బలహీనంగా మారుతాయి. భవిష్యత్తులో బోలు ఎముకల వ్యాధి వంటి వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. ఇక పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై కూడా కాల్షియం లోపం తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. శిశువు ఎముకలు సరిగ్గా అభివృద్ధి చెందవు. ఇది పుట్టిన తరువాత శిశువులో బలహీనతకు దారితీస్తుంది. అలాగే శిశువు గుండె, కండరాలతో పాటు నరాల అభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. బిడ్డ కడుపులో తగినంత కాల్షియం పొందకపోతే.. అది భవిష్యత్తులో చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. గర్భధారణ సమయంలో స్త్రీలకు రోజుకు 1000 నుంచి 1200 %ఎ్ర% కాల్షియం అవసరం ఉంటుంది. ఇది పాలు, పెరుగు, జున్ను, ఆకుకూరలు, నువ్వులు, బాదం వంటి ఆహార పదార్థాల ద్వారా లభిస్తుంది. అయితే నువ్వులు వేడి చేసే అవకాశం కూడా ఉంటుంది. కాల్షియం లోపం ఉంటే వైద్యుడి సూచన మేరకు కాల్సియం సప్లిమెంట్స్‌ను తీసుకోవచ్చు.

# బాడీలో ఈ లక్షణాలు కనిపిస్తే.. కొలెస్ట్రాల్ పెరిగినట్లే..?

కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, మొదటగా కనిపించే లక్షణం కాళ్ళలో నొప్పి లేదా తిమ్మిరి. నడుస్తున్నప్పుడు లేదా విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కాళ్ళలో బరువు లేదా తిమ్మిరి ద్వారా దీనిని గుర్తించవచ్చు. చేతులు మరియు కాళ్ళలో తిమ్మిరి, జలదరింపు లేదా చల్లగా అనిపించడం కూడా అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు. కొంతమందిలో, పాదాల రంగు కూడా నీలం రంగులో కనిపించడం ప్రారంభమవుతుంది.ఛాతీలో నొప్పి లేదా ఒత్తిడి కూడా పెరిగిన కొలెస్ట్రాల్ ప్రధాన లక్షణం. వాస్తవానికి, కొలెస్ట్రాల్ ధమనులలో పేరుకుపోయినప్పుడు, ఛాతీలో మంట లేదా బిగుతుగా అనిపించడం జరుగుతుంది. ఇది గుండెపోటు లేదా కరోనరీ ఆర్టరీ వ్యాధికి సంకేతం కావచ్చు.మెడ, దవడ లేదా భుజంలో నొప్పి కూడా దీనికి సంకేతం కావచ్చు. శరీరంలో రక్త ప్రవాహం తగ్గినప్పుడు, ఈ భాగాలలో అసాధారణ నొప్పి లేదా దృఢత్వం అనుభూతి కలుగుతుంది. దీనిని ప్రజలు తరచుగా కండరాల నొప్పిగా భావించి విస్మరిస్తారు. తల బరువుగా అనిపించడం లేదా తల తిరుగుతున్నట్లు అనిపించడం కూడా కొలెస్ట్రాల్ పెరిగినట్లు సూచిస్తుంది. మెట్లు ఎక్కేటప్పుడు ఊపిరి ఆడకపోవడం లేదా త్వరగా అలసిపోవడం వంటివి కూడా విస్మరించకూడదు.పసుపు రంగు లేదా కళ్ళ చుట్టూ పసుపు వలయాలు ఏర్పడటం కూడా దాని లక్షణాలు కావచ్చు. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి క్షీణిస్తోందనడానికి సంకేతం.మీ శరీరంలో ఇలాంటి మార్పులు గమనించినట్లయితే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి. సకాలంలో రోగ నిర్ధారణ, చికిత్స ఈ పరిస్థితి తీవ్రంగా మారకుండా నిరోధించవచ్చు. తల బరువుగా అనిపించడం లేదా తల తిరుగుతున్నట్లు అనిపించడం కూడా కొలెస్ట్రాల్ పెరిగినట్లు సూచిస్తుంది. మెట్లు ఎక్కేటప్పుడు ఊపిరి ఆడకపోవడం లేదా త్వరగా అలసిపోవడం వంటివి కూడా విస్మరించకూడదు.

## బిజినెస్

### మొరాయించిన ఎయిర్‌టెల్ సేవలు.. కంపెనీపై యూజర్ల ఆగ్రహం..!

భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి మొరాయించింది. ఈ సారి బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది. ఈ నెల 8న ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే. దాంతో కాల్స్, ఎస్ఎంఎస్, ఇంటర్‌నెట్ సేవలు స్తంభించాయి. డౌన్‌డెటెక్టర్ నుంచి వచ్చిన డేటా ప్రకారం.. మధ్యాహ్నం 12:15 గంటల ప్రాంతంలో ఫిర్యాదులు వచ్చాయి. 7,100 మందికి పైగా వినియోగదారులు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. ఎయిర్‌టెల్ కస్టమర్ సపోర్ట్ హ్యాండిల్ ఎయిర్‌టెల్ కేర్స్ 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. 'తాత్కాలిక కనెక్టివిటీ సమస్య'గా పేర్కొంది. సమస్యను గంటలోగా పరిష్కారమవుతుందని పేర్కొంది. యూజర్లు తమ మొబైల్స్‌ను రీ స్టార్ట్ చేయాలని కంపెనీ సూచించింది. ఎయిర్ ట్వీట్‌లో 'ఈ అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండి. ఈ సమస్య తాత్కాలిక కనెక్టివిటీ అంతరాయం కారణంగా జరుగుతుంది. దాదాపు ఒక గంటలో పరిష్కారమవుతుంది. మీ మొబైల్‌ను ఒకసారి రీస్టార్ట్ చేయండి' అని పేర్కొంది. నెట్‌వర్క్‌లో అంతరాయంపై సోషల్ మీడియా వేదికగా యూజర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ రోజు బెంగళూరులో ఎయిర్‌టెల్ ఇంటర్‌నెట్ నిలిచిపోయింది. కంపెనీ వినియోగదారులకు ముందుగానే తెలియజేయకూడదా?' అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. మరొక యూజర్ 'గత 6 గంటలుగా ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ సేవలు నిలిచిపోయాయి. కాల్స్ రావడం లేదు. ఇంటర్నెట్ కూడా స్తంభించింది. కస్టమర్ కేర్ నుంచి కూడా స్పందన లేదు. దీనిపై % u=ూ×% చర్య తీసుకోవాలి' అంటూ డిమాండ్ చేశాడు.

# అనిల్ అంబానీకి పెరుగుతున్న కష్టాలు..!
# ఫ్రాడ్‌గా ప్రకటించిన బ్యాంక్ ఆఫ్ ఇండియా!




పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి కష్టాలు పెరుగుతున్నాయి. దివాళా తీసిన రియలన్స్ కమ్యూనికేషన్ అకౌంట్లను ఎస్‌బీఐ బ్యాంక్ ఫ్రాడ్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా బ్యాంక్ ఆఫ్ ఇండియా సైతం కంపెనీ అకౌంట్స్ మోసపూరితమని ప్రకటించింది. ఇందులో మాజీ డైరెక్టర్, పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ పేరు సైతం ఈ కేసులో చేర్చింది. రెగ్యులేటరీ ఫైలింగ్స్ ప్రకారం.. బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఈ రుణ ఖాతాను మోసపూరితంగా ప్రకటించింది. 2016లో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపించింది. ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆగస్టు 2016లో రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు మూలధనం, నిర్వహణ వ్యయాన్ని అవసరాలను తీర్చడానికి రూ.700 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. ఆర్‌కామ్, రిలయన్స్ టెలికామ్, అంబానీ అకౌంట్లను ఫ్రాడ్ అకౌంట్లుగా నిర్ధారించింది. మంజూరు చేసిన రుణాలను ఇతర మార్గాలకు మళ్లించడం, నిబంధనలు పాటించలేదని పేర్కొంది. ఈ కంపెనీతో సంబంధాలు ఉన్న కొంత మందికి నోటీసులు పంపించినట్లు చెప్పింది. ఈ మేరకు ఆగస్టు 22, 2025 రోజున ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో రిలయన్స్ కమ్యూనికేషన్స్ వెల్లడించింది. ఆగస్టు 8వ తేదీన తమకు నోటీసులు అందినట్లు తెలిపింది. నోటీసుల ప్రకారం.. రూ.724.78 కోట్ల రుణాలకు సంబంధించి రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ లోన్ అకౌంట్లు, అనిల్ ధీరూభాయ్ అంబానీ, మంజారి ఆశిష్ కాకెర్‌లను ఫ్రాడ్‌గా పేర్కొంది. 2017, జూన్ 30 నాటికే నిరర్థక ఆస్తులుగా నిర్ణయం తీసుకున్నారని.. ఈ విషయంపై రుణ గ్రహీతలు, గ్యారెంటీ ఇచ్చిన వారికి సమాచారం అందిస్తూ వచ్చామని.. అయినప్పటికీ ఆ విషయాన్ని వారు పట్టించుకోలేదని పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో ఎస్‌బీఐ సైతం అకౌంట్లను మోసపూరితమని ప్రకటించిన విషయం తెలిసిందే. రుణాల నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా బ్యాంకు నిధులను దుర్వినియోగం చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఎస్‌బీఐ ఫిర్యాదు మేరకు సీబీఐ శనివారం రిలయన్స్ కమ్యూనికేషన్, అంబానీ నివాసానికి సంబంధించిన ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించింది. ఆసియాలోనే ధనవంతుడైన ముకేశ్ అంబానీ తమ్ముడైన అనిల్ అంబానీపై ఎస్‌బీఐని మోసం చేశారన్న ఫిర్యాదు అందిందని పేర్కొంది. అనిల్ అంబానీ ప్రతినిధి వివరణ ఆరోపణలను ఖండించారు. ఎస్‌బీఐ దాఖలు చేసిన ఫిర్యాదు పది సంవత్సరాల కంటే పాత విషయాలకు సంబంధించిందని.. ఆ సమయంలో అంబానీ కంపెనీకి నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారని.. కంపెనీ రోజువారీ నిర్వహణలో ఎలాంటి పాత్రలేదని పేర్కొన్నారు. అయితే, రిలయన్స్ కమ్యూనికేషన్స్ కంపెనీకి ఎస్‌బీఐ రూ. 2,227.64 కోట్లు రుణాలు ఇచ్చింది. 2016 ఆగస్టు 26 నుంచి వడ్డీ, ఖర్చులు అదనం కాగా.. రూ.786.52 కోట్ల బ్యాంక్ గ్యారెంటీ సైతం ఉన్నది. ఈ క్రమంలో ఆ కంపెనీని, ప్రమోటర్ అనిల్ అంబానీ అకౌంట్లను ఫ్రాడ్‌గా ఎస్‌బీఐ ప్రకటించింది.

# ఆన్‌లైన్ గేమింగ్ నుంచి ఆర్థిక సేవల వైపు.. డ్రీమ్11 కొత్త బిజినెస్

దేశంలో ఆన్‌లైన్ మనీ ఆధారిత గేమింగ్‌పై నిషేధం పడింది. దీంతో అనేక గేమింగ్ సంస్థలు కొత్త మార్గాలను వెతుకుతున్నాయి. ఈ క్రమంలోనే డ్రీమ్11 ఇప్పుడు కొత్త బిజినెస్ ప్రారంభించేందుకు సిద్ధమైంది. చాలా మందికి డ్రీమ్11 ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ గురించి తెలిసే ఉంటుంది. ఇప్పుడు ఈ సంస్థ కొత్త రంగంలోకి అడుగుపెడుతోంది. ఎందుకంటే ఆన్‌లైన్ గేమింగ్‌పై ప్రభుత్వం నిషేధం విధించిన తర్వాత, డ్రీమ్11 మాతృ సంస్థ డ్రీమ్ స్పోర్ట్స్ ఇప్పుడు ఆర్థిక సేవల రంగంలోకి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో డ్రీమ్ మనీ పేరుతో కొత్త యాప్‌తో వచ్చేస్తోంది.

**కొత్త ప్రయాణం**

డ్రీమ్ 11 స్పోర్ట్స్ భారతదేశంలో మనీ ఆధారిత ఆన్‌లైన్ గేమ్‌లలో కీలకంగా ఉండేది. కానీ, ప్రభుత్వం డబ్బు ఆధారిత ఆన్‌లైన్ గేమ్‌లపై నిషేధం విధించడంతో, వాళ్లు ఆ గేమ్‌లను మూసివేయాల్సి వచ్చింది. అయినా, డ్రీమ్ స్పోర్ట్స్ అక్కడితో ఆగిపోకుండా కొత్త బిజినెస్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఈ యాప్ గత కొన్ని నెలలుగా పైలట్ ప్రాజెక్ట్‌గా నడుస్తోంది. ఇంకా అధికారికంగా లాంచ్ కాలేదు. గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఈ యాప్‌లో చిన్న మొత్తం రూ.10 నుంచి బంగారం కొనుగోలు చేయొచ్చు. రూ.1,000 నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. అంటే, ఇది ఒక సరికొత్త ఆర్థిక సేవల ప్లాట్‌ఫామ్‌గా రూపొందుతోందని చెప్పవచ్చు.

**డ్రీమ్ సూట్ ఫైనాన్స్**

డ్రీమ్ మనీ యాప్‌ని డ్రీమ్ స్పోర్ట్స్‌లో ఒక భాగమైన డ్రీమ్‌సూట్ అనే యూనిట్ అభివృద్ధి చేస్తోంది. డ్రీమ్‌సూట్ వెబ్‌సైట్‌లో వాళ్లు చెప్పిన ప్రకారం, త్వరలోనే సజావుగా ఆర్థిక సేవలు అందించే ప్లాట్‌ఫామ్‌ని లాంచ్ చేయబోతున్నారు. అంటే, డ్రీమ్11 ఇప్పుడు గేమింగ్ నుంచి ఫైనాన్షియల్ సర్వీసెస్ వైపు మళ్లుతోందని స్పష్టమవుతోంది. ఈ కొత్త వెంచర్ ద్వారా డ్రీమ్ స్పోర్ట్స్ సామాన్యులకు సులువైన ఆర్థిక సేవలను అందించాలని చూస్తోంది. బంగారం కొనుగోలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు వంటి సేవలతో యూజర్లకు స్మార్ట్ నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించాలని భావిస్తోంది.

**ఇంకా ఏం చేస్తోంది?**

డ్రీమ్ స్పోర్ట్స్ కేవలం డ్రీమ్11 గేమింగ్ ప్లాట్‌ఫామ్‌కే పరిమితం కాదు. వాళ్లు ఇప్పటికే ఎన్నో రంగాల్లో తమ వ్యాపారాన్ని విస్తరించింది. వాటిలో స్పోర్ట్స్ ఎక్స్‌పీరియన్స్, ట్రావెల్ ప్లాట్‌ఫామ్, స్పోర్ట్స్ ఈవెంట్ టికెటింగ్, వ్యాపార సేవలు, గేమ్ డెవలప్‌మెంట్ యూనిట్ ఉన్నాయి. దీంతోపాటు లాభాపేక్ష రహిత సంస్థ, సామాజిక సేవల కోసం కూడా పనిచేస్తోంది. ఈ విధంగా డ్రీమ్ స్పోర్ట్స్ ఒక్క గేమింగ్‌కే కాకుండా, వివిధ రంగాల్లో తమ వ్యాపారాన్ని విస్తరిస్తోంది. ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం డ్రీమ్ స్పోర్ట్స్‌కి ఒక పెద్ద షాక్ ఇచ్చినా, మరో వ్యాపారం పేరుతో కస్టమర్లకు సేవలను అందించేందుకు సిద్ధమవుతోంది.



# ప్రభావం చూపని బౌలర్లు..
# టీమిండియాపై ఆస్ట్రేలియా ఘన విజయం

బ్రిస్బేన్ వేదికగా భారత ఏ మహిళల జట్టుతో జరిగిన ఏకైక అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఏ మహిళల జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌ల్లో ఇరు జట్లు సమాంతరంగా నిలిచినా, రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా పైచేయి సాధించి, గెలుపు సొంతం చేసుకుంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 299 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆస్ట్రేలియా 305 పరుగులు చేసింది. 6 పరుగులు వెనుకపడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ 286 పరుగులకు ఆలౌటై, ఆసీస్ ముందు 281 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేదనలో బ్యాటర్లంతా తలో చేయడంతో ఆసీస్ 85.3 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. రేచల్ ట్రెనామన్ (64), మ్యాడీ డ్రేక్ (68), అనిక లియారాయ్డ్ (72) అర్ధ సెంచరీలతో సత్తా చాటగా.. కెప్టెన్ తహిల విల్సన్ (46) ఓ మోస్తరు స్కోర్ చేసింది. నికోల్ ఫాల్టుమ్ (16 నాటౌట్), ఎల్లా హేవర్డ్ (4) ఆసీస్‌కు విన్నింగ్స్ రన్స్ అందించారు. 281 పరుగుల లక్ష్యాన్ని డిఫెండ్ చేసుకోవడంలో భారత బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. కెప్టెన్ రాధా యాదవ్ 8 మంది బౌలర్లు మార్చిమార్చి ప్రయోగించినా ఎలాంటి సానుకూల ఫలితం రాలేదు. సైమా ఠాకోర్ 2, జోషిత, తనుశ్రీ తలో వికెట్ తీశారు. అంతకుముందు యామీ ఎడ్గర్ (19-6-57-5) ఐదు వికెట్ల ప్రదర్శనతో, ప్రెస్ట్‌విడ్జ్ (13.4-2-47-3) మూడు వికెట్ల ప్రదర్శనతో చెలరేగడంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 286 పరుగులకే పరిమితమైంది. రాఘ్వి బిస్త్ (86) రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత్‌ను ఆదుకుంది. షఫాలీ వర్మ (52) అర్ధ సెంచరీతో రాణించింది. తేజల్ (39), తనుశ్రీ (25), టైటాస్ సాధు (22 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు.



**శతక్కొట్టిన జింజర్**

లోయర్ ఆర్డర్ బ్యాటర్ సియన్నా జింజర్ (103) సెంచరీతో రాణించడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ స్కోర్‌కు ధీటుగా బదులిచ్చింది. జింజర్‌కు నికోల్ ఫాల్టుమ్ (54), తహిల విల్సన్ (49) సహకరించారు. భారత బౌలర్లలో సైమా ఠాకోర్ 3, రాధా యాదవ్, మిన్నూ మణి తలో 2 వికెట్లు పడగొట్టారు.

**ఆదుకున్న రాఘ్వి**

తొలి ఇన్నింగ్స్‌లో రాఘ్వి బిస్త్ (93), జోషిత (51) ఆదుకోవడంతో భారత్ 299 పరుగులు చేయగలిగింది. ఆసీస్ బౌలర్లలో బ్రౌన్, ప్రెస్ట్‌విడ్జ్ తలో 3 వికెట్లు తీశారు కాగా, భారత ఏ మహిళల జట్టు మల్టీ ఫార్మాట్ సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించింది. ఈ సిరీస్‌లో తొలుత టీ20 సిరీస్ జరగగా.. ఆసీస్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. అనంతరం భారత్ వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. తాజాగా ఏకైక అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో గెలిచి ఆసీస్ సిరీస్‌ను చేజిక్కించుకుంది.

## అఫ్ఘానిస్తాన్ జట్టు ప్రకటన.. కెప్టెన్‌గా రషీద్ ఖాన్

ఆసియాకప్-2025 కోసం 17 మంది సభ్యులతో కూడిన జట్టును అఫ్ఘానిస్తాన్ క్రికెట్ బోర్డు ఆదివారం ప్రకటించింది. ఈ జట్టుకు స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ నాయకత్వం వహించనున్నాడు. సెప్టెంబర్ 9న అబుదాబిలో జరిగే టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో హాంకాంగ్‌తో అఫ్ఘానిస్తాన్ తలపడనుంది. ఈ టోర్నీ ఆరంభానికి ముందు అఫ్ఘాన్ జట్టు.. యూఏఈ, పాకిస్తాన్‌తో ట్రై-సిరీస్ ఆడనుంది. ఆసియాకప్ సన్నాహకాల్లో భాగంగా ఈ ముక్కోణపు సిరీస్‌ను ప్లాన్ చేశారు. ఇంతకముందే ఆగస్టు 5న ఆసియాకప్ కోసం అఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు 22 మంది సభ్యుల ప్రాథమిక జట్టును ప్రకటించింది. ఇప్పుడు అందులో నుంచి 17 మంది పేర్లను ఏసీబీ ఖరారు చేసింది. రషీద్ ఖాన్ డిప్యూటీగా వికెట్ కీపర్ బ్యాటర్ రహ్మానుల్లా గుర్బాజ్ వ్యవహరించనున్నాడు. ఆసియాకప్ ఎంపికైన జట్టులో చాలా మంది ఆటగాళ్లు ట్రై-సిరీస్‌లో పాల్గొంటారని ఏసీబీ ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా ట్రై-సిరీస్ ఆగస్టు 29న ప్రారంభమై, సెప్టెంబర్ 7న ముగియనుంది.

**ఆసియాకప్-2025కు అఫ్ఘాన్ జట్టు ఇదే**

రషీద్ ఖాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, దర్విష్ రసూలీ, సెదిఖుల్లా అటల్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నాయబ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, ముజీబ్ ఉర్ రహమాన్, అల్లాహ్ గజన్ఫార్. నూర్ అహ్మద్, ఫారిక్ అహ్మద్ మాలిక్, నవీన్-ఉల్-హక్, ఫజల్హాక్ ఫరూకీ




రిజర్వ్ ఆటగాళ్లు: వఫివుల్లా తారఖాల్, నంగ్యాల్ ఖరోటే, అబ్దుల్లా అహ్మద్‌జాయ్

**ఆసియాకప్‌లో అఫ్ఘాన్ షెడ్యూల్**

అఫ్ఘానిస్తాన్ వర్సెస్ హాంకాంగ్- సెప్టెంబర్ 9 షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి
అఫ్ఘానిస్తాన్ వర్సెస్ బంగ్లాదేశ్ -సెప్టెంబర్ 16 షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి
అఫ్ఘానిస్తాన్ వర్సెస్ శ్రీలంక -సెప్టెంబర్ 18 షేక్ జాయెద్ స్టేడియం, అబుదాబి

## స్పోర్ట్స్

### కుప్పకూలిన సౌతాఫ్రికా.. చరిత్రలో రెండో అతి భారీ విజయం సాధించిన ఆస్ట్రేలియా



ఆస్ట్రేలియా జట్టు తమ వన్డే క్రికెట్ చరిత్రలో రెండో అతి భారీ విజయం సాధించింది. ఇవాళ (ఆగస్ట్ 24) సౌతాఫ్రికాతో జరిగిన నామమాత్రపు వన్డేలో 276 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పరుగుల పరంగా ఆసీస్‌కు అతి భారీ విజయం నెదర్లాండ్స్‌పై (2023 వన్డే వరల్డ్‌కప్‌లో 309 పరుగుల తేడాతో) దక్కింది. యాదృచ్ఛికంగా ఈ మ్యాచ్‌లో ఆసీస్ చేసిన స్కోర్ కూడా వారి వన్డే క్రికెట్ చరిత్రలో రెండో అతి భారీ స్కోర్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 431 పరుగులు చేసింది. వన్డేల్లో ఆసీస్ తమ అతి భారీ స్కోర్‌ను కూడా సౌతాఫ్రికాపైనే చేసింది. 2006లో జోహనెస్‌బర్గ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ 4 వికెట్ల నష్టానికి 434 పరుగులు చేసింది. సౌతాఫ్రికా విషయానికొస్తే.. ఆ జట్టుకు పరుగుల పరంగా వన్డేల్లో ఇదే అతి భారీ పరాజయంగా నిలిచింది. దీనికి ముందు 2023 వరల్డ్‌కప్‌లో భారత్ చేతిలో ఎదురైన 243 పరుగుల పరాజయం వారికి వన్డేల్లో అతి భారీ పరాజయంగా ఉండింది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 432 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ 24.5 ఓవర్లలో 155 పరుగులకే కుప్పకూలింది. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ కూపర్ కన్నోలీ (5/22) అద్భుత ప్రదర్శనతో చెలరేగి సౌతాఫ్రికా పతనాన్ని శాశించాడు. మ్యాచ్ పూర్తి వివరాల్లోకి వెళితే.. 3 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన చివరి వన్డేలో ఆసీస్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసింది. ట్రవిస్ హెడ్ (142), మిచెల్ మార్ష్ (100), గ్రీన్ (118 నాటౌట్) సెంచరీలతో కదంతొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 431 పరుగులు చేసింది. ఆసీస్ ఇ?న్నింగ్స్‌లో అలెక్స్ క్యారీ (50 నాటౌట్) అర్ధ సెంచరీతో రాణించాడు. అనంతరం? కష్టసాధ్యమైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సౌతాఫ్రికా.. కూపర్ కన్నోలీ (6-0-22-5), జేవియర్ బార్ట్‌లెట్ (6-0-45-2), సీన్ అబాట్ (4-0-27-2), ఆడమ్ జంపా (4.5-1-31-1) ధాటికి 155 పరుగులకే ఆలౌటైంది. సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో డెవాల్డ్ బ్రెవిస్ (49) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ గెలుపుతో ఆసీస్ ఇదివరకే కోల్పోయిన సిరీస్‌లో సౌతాఫ్రికా ఆధిక్యాన్ని 1-2కు తగ్గించింది. తొలి రెండు వన్డేల్లో సౌతాఫ్రికా గెలుపొందిన విషయం తెలిసిందే. కాగా, వన్డే సిరీస్‌కు ముందు ఇరు జట్ల మధ్య జరిగిన 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆసీస్ 1-2 తేడాతో కైవసం చేసుకుంది.


# 'మహావతార్ నరసింహ' బ్లాక్‌బస్టర్ ట్రైలర్ చూశారా?



'మహావతార్ నరసింహ' సినిమా విడుదలై నెల కావస్తుంది. అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుంది. ఇప్పటికే అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన ఇండియన్ యానిమేషన్ మూవీగా రికార్డ్ క్రియేట్ చేసింది. ఇప్పటి వరకు ఏకంగా రూ. 280 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది. మూవీ భారీ విజయం అందుకోవడంతో తాజాగా మేకర్స్ కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. అశ్విన్ కుమార్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయ్, చైతన్య దేశాయ్ సంయుక్తంగా 'మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రాన్ని తెరకెక్కించారు. జులై 25న విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు నుంచి అద్భుతమైన స్పందన రావడంతో ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్ నిండిపోయాయి. ఇప్పటికి కూడా కొన్ని చోట్ల విజయవంతంగా రన్ అవుతుంది.

# సరికొత్త అందాలతో మెరిసిన ఖుషి కపూర్






# విశాల్ 35వ సినిమా 'మకుటం' టీజర్ రిలీజ్

ఇటీవల మదగదరాజ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్ అందుకున్న నటుడు విశాల్ మరో కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన కెరీర్‌లో 35వ చిత్రంగా రాబోతున్న ఈ చిత్రానికి 'మకుటం' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను మేకర్స్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆదివారం ఒక ఆసక్తికరమైన టీజర్‌ను విడుదల చేసింది. ఈ సినిమాకు రవి అరసు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో విశాల్‌ను ఒక శక్తివంతమైన పాత్రలో చూపించారు. యాక్షన్ సన్నివేశాలు, గ్రాఫిక్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రంలో విశాల్ సరసన దుషారా విజయన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సూపర్ గుడ్ ఫిల్మ్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. వారి బ్యానర్‌లో ఇది 99వ చిత్రం.

# యంగ్ హీరోయిన్ ప్రేమలో 'అర్జున్ దాస్' !

కోలీవుడ్ నటుడు అర్జున్ దాస్ ప్రేమలో పడ్డాడు. ఈమేరకు తమిళ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఖైదీ సినిమాలో విలన్‌గా నటించిన అర్జున్ దాస్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా దగ్గరయ్యాడు. ప్రస్తుతం ఓజీ సినిమాలో ఆయన కీలక పాత్రలో కనిపించనున్నారు. అయితే, ఒక యంగ్ హీరోయిన్‌తో అర్జున్ దాస్ ప్రేమలో ఉన్నారని నెట్టింట వైరల్ అవుతుంది. 2017లో వచ్చిన 'ఆక్సిజన్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అర్జున్ దాస్.. మాస్టర్, విక్రమ్ చిత్రాలతో పాపులారిటీ తెచ్చుకున్నారు. అయితే, యంగ్ హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మితో ప్రేమలో ఉన్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. వారిద్దరూ కలిసి ఒక వెబ్ సిరీస్ కోసం పనిచేస్తుండగా ఈ ప్రచారం జరుగుతుంది. కానీ, అర్జున్ దాస్ ఖండించారు. ఆపై ఐశ్వర్య లక్ష్మి కూడా తామిద్దరం మంచి స్నేహితులమంటూ వివరణ ఇచ్చారు. అయినప్పటికీ ప్రచారం మాత్రం ఆగడం లేదు. కొందరు మాత్రం నిప్పు లేనిదే పొగ రాదంటూనే వారి ప్రేమ నిజమేనంటూ చెప్పుకొస్తున్నారు. సరైన సమయం చూసి ప్రేమ గురించి అందరికీ తెలుపుతారంటూ పేర్కొంటున్నారు. బ్యాంకు ఉద్యోగిగా, రేడియో జాకీగా అర్జున్ దాస్ పనిచేయగా.. ఐశ్వర్య లక్ష్మి వైద్య విద్య పూర్తి చేశారు. ఐశ్వర్య లక్ష్మి తెలుగులో సత్యదేవ్‌తో గాడ్సే మూవీలో నటించారు. ప్రస్తుతం 'సంబరాల ఏటి గట్టు'లో సాయిధరమ్ తేజ్‌తో నటిస్తున్నారు. మట్టి కుస్తీ, కింగ్ ఆఫ్ కొత్త,పొన్నియిన్ సెల్వన్,థగ్ లైఫ్ వంటి భారీ చిత్రాల్లో ఆమె మెప్పించారు. కేరళలోని తిరువనంతపురంలో జన్మించిన ఈ బ్యూటీ తమిళ ఇండస్ట్రీలో చాలా సినిమాలు చేశారు.





Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,